● వార్త అక్షర సత్యం


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 25, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# నకిలీ సర్టిఫికెట్ బాగోతం

# గుట్టురట్టు..

2లో

"ప్రభాతవార్త" వరుస కథనాలతో స్పందన

## వయోజన విద్యాశాఖ సూపర్ వైజర్ సస్పెన్షన్

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: నకిలీ పుట్టిన తేదీతో ఎనిమిదేళ్లపాటు వ్యవస్థ కళ్ళు కప్పిన ఓ ఉద్యోగి ఉదంతం ఎట్టకేలకు ముగింపుకు వచ్చింది. నకిలీ పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న సూపర్ వైజర్ పై తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ వేటు వేశారు. మంగళవారం సదరు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

క్రిప్టో కరెన్సీ మోసాలు

## రూ. 2వేల కోట్ల దందా

లక్షలలో మోసపోయిన బాధితులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: క్రిప్టో కరెన్సీ డమ్మీ యాప్ ప్రభుత్వం దందాలు అనేకమంది కోట్లలో పెట్టుబడులు పెట్టి ఒకరితో ఒకరు పెట్టుబడులు పెట్టించి , యాప్ మూత పడడంతో పెట్టిన డబ్బులు వస్తాయో లేదోనని ఆత్మహత్య చేసుకుంటున్నా ఈ అనేకంగా జరుగుతున్నాయి. ఈ క్రిప్టీ కరెన్సీలో డమ్మీ ఆఫ్ లా నుండి మెట్ఫోండ్ , యు బిట్టు, యూనిట్ మాటా జిల్లా జిల్లా నుండి సుమారు 2000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినారు. వీటికి జనాలు ఆకర్షితులై ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టినారు. కొంతమంది చేపిస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వెలుగు చూస్తున్న క్రిప్టో వస్తాయి అని తెలుపడంతో గ్రామీణ ప్రజల మొత్తంలో పెట్టుబడి పెట్టినారు జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది.

డిసెంబర్లో డబ్బులు ఇస్తామన్న నిర్వాహకులు డబ్బులు వస్తాయని నమ్మిన బాధితులు డబ్బులు ఇచ్చిన వారితో ఇబ్బందులు పడుతున్న బాధితులు.. అప్పులు పెరగడం అవమానాలు భరించలేక ఆత్మహత్యలు యాప్ల నిర్వహణపై ఒత్తిడి తేవాలని బాధితులు డిమాండ్.. బాధితులను ఆదుకోవాలని వినతులు

2లో

## గోదావరి పవిత్రతను కాపాడడం అందరి బాధ్యత: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



2లో

ధర్మపురి,ప్రభాతవార్త. ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది పవిత్రతను కాపాడడం మన అందరి బాధ్యత అని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ధర్మపురి మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి నది పవిత్రతను కాపాడే ఉద్దేశ్యంతో స్వచ్ఛ ధర్మపురి స్వచ్ఛ గోదావరి పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.

## పెద్దపల్లి వ్యవసాయ కార్యాలయంలో ఏసీబీ దాడులు

రికార్డుల పరిశీలనలో విస్తుపోయే నిజాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఒక్కసారిగా మెరుపు దాడులు నిర్వహించడం స్థానిక ప్రభుత్వ వర్గాల్లో పెను కలకలం రేపింది. కార్యాలయంలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఏసీబీ బృందం ఈ సర్ప్రైజ్ చెక్ నిర్వహించింది. ఈ తనిఖీల్లో కార్యాలయ నిర్వహణలో ఉన్న అనేక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం ఒక్కొక్కటిగా బయటపడ్డాయి.



2లో




# నకిలీ సర్టిఫికెట్ బాగోతం గుట్టురట్టు

## "ప్రభాతవార్త" వరుస కథనాలతో స్పందన

## వయోజన విద్యాశాఖ సూపర్ వైజర్ సస్పెన్షన్

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** నకిలీ పుట్టిన తేదీతో ఎనిమిదేళ్లపాటు వ్యవస్థ కళ్ళు కప్పిన ఓ ఉద్యోగి ఉదంతం ఎట్టకేలకు ముగింపుకు వచ్చింది. నకిలీ పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న సూపర్ వైజర్ పై తెలంగాణ రాష్ట్ర వయోజన విద్యాశాఖ డైరెక్టర్ వేటు వేశారు. మంగళవారం సదరు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం :

నకిలీ పుట్టిన తేదీపై ప్రభాతవార్త పత్రికలో వరుసగా వచ్చిన పరిశోధనాత్మక కథనాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలకలం రేపాయి. ఒక సామాన్య పౌరుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా,ప్రభాతవార్త బృందం లోతుగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తెచ్చారు. స్పందించిన ఉన్నతాధికారులు, అంతర్గత విచారణ చేపట్టి ఆరోపణలు నిజమేనని నిర్ధారించుకున్నారు.

### సామాన్యుడి పోరాటానికి దక్కిన విజయం:

తప్పుడు పుట్టిన తేదీ పత్రాలతో అర్హత లేని వారు పదవుల్లో కొనసాగడంపై సదరు ఫిర్యాదుదారుడు అలుపెరగని పోరాటం చేశారు. "ప్రభాతవార్త" పత్రిక సహకారంతోనే అక్రమార్కుడి బాగోతం బయటపడిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

### ఉద్యోగుల్లో మొదలైన వణుకు:

సస్పెన్షన్ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వయోజన విద్యాశాఖలో పని చేస్తున్న ఇతర ఉద్యోగుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. రాష్ట్ర కార్యాలయం ప్రస్తుతం జిల్లాలోని ప్రతి ఉద్యోగి ఒరిజినల్ సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. గతంలో జరిగిన నియామకాల్లో ఇంకెవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డారా, అనే కోణంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిని తుడిచి పెట్టేందుకు ఇలాంటి కఠిన నిర్ణయాలు అవసరమని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

# పెద్దపల్లి వ్యవసాయ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు

## రికార్డుల పరిశీలనలో విస్తుపోయే నిజాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఒక్కసారిగా మెరుపు దాడులు నిర్వహించడం స్థానిక ప్రభుత్వ వర్గాల్లో పెను కలకలం రేపింది. కార్యాలయంలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఏసీబీ బృందం ఈ సర్ప్రైజ్ చెక్ నిర్వహించింది. ఈ తనిఖీల్లో కార్యాలయ నిర్వహణలో ఉన్న అనేక లోపాలు, అధికారుల నిర్లక్ష్యం ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, ఉద్యోగుల హాజరు నమోదులో నిబంధనలు పాటించకపోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు. తనిఖీల సందర్భంగా రైతులకు సంబంధించిన కీలక పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ఏసీబీ గుర్తించింది. రైతు బీమా, ఫార్మ్ మెకానైజేషన్ వంటి ముఖ్యమైన దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా, నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, బాధ్యులపై కేసులు నమోదు చేయకుండా కాలయాపన చేయడం వెనుక ఉన్న కారణాలపై ఆరా తీశారు. కార్యాలయంలోని కొన్ని అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలను సైతం అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలకు సంబంధించి సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. రైతులకు సేవలు అందించడంలో ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా 1064 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ హెచ్చరించారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

# గోదావరి పవిత్రతను కాపాడడం అందరి బాధ్యత: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**ధర్మపురి,ప్రభాతవార్త.** ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నది పవిత్రతను కాపాడడం మన అందరి బాధ్యత అని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ధర్మపురి మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి నది పవిత్రతను కాపాడే ఉద్దేశ్యంతో స్వచ్ఛ ధర్మపురి స్వచ్ఛ గోదావరి పేరుతో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి నది స్వచ్ఛతను కాపాడడానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. గోదావరి నదిలో భక్తులు చెత్తను వేయకూడదని, గోదావరి నది దైవంతో సమానమని అన్నారు. ధర్మపురి పట్టణంలో మిగిలి ఉన్న డ్రైనేజ్ నిర్మాణ పనులను తొందరలోనే నిర్మిస్తామని అన్నారు.గోదావరి స్వచ్ఛత కోసం కలిసికట్టుగా ముందుకు రావడం అభినందనీయమని, కార్యక్రమంలో పాల్గొని చెత్తను తొలగించిన మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, సంగి ఆనంద్, చీపిరిశెట్టి రాజేష్, వాంకుడోత్ విజయ్ బాబు,ఒజ్జల లక్ష్మణ్, వీరవేణి నాగలక్ష్మి ,పవన్,సంధ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు-2027కు కట్టుదిట్టమైన భద్రతా ప్రణాళిక : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాబోయే గోదావరి పుష్కరాలు–2027 నిర్వహణకు సంబంధించి భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పుష్కరాలు జరిగే ప్రాంతాల పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సంబంధిత సి.ఐలు, డి.ఎస్.పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖ తరఫున చేపట్టాల్సిన సమగ్ర భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ , పార్కింగ్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల విస్తృత ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, విఐపీ ఘాట్‌లు, పుష్కర ఘాట్‌లు , తాత్కాలిక స్నాన ఘాట్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే పుష్కరాలను పురస్కరించుకొని జిల్లాకు ప్రతిరోజు సుమారు 15 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. గత పుష్కరాల అనుభవాలను విశ్లేషించి, ఈసారి మరింత కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన స్నాన ఘాట్‌లు, మంగళ ఘాట్, విఐపీ ఘాట్‌లు, పుష్కర హారతి ప్రదేశాలు మరియు ఇరుకు రహదారులను హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించి అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని తెలిపారు.ప్రతి ఘాట్‌కు ప్రత్యేక అత్యవసర మార్గం కేటాయించి అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేసి, వాహనాల రాకపోకలకు వన్‌వే మరియు ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి.ఎస్.పిలు రఘు చందర్, రాములు, సి.ఐలు అనిల్ కుమార్, సుధాకర్, రామ్ నరసింహా రెడ్డి తదితరులు మరియు సంబంధిత ఎస్.ఐలు పాల్గొన్నారు.

# డిజిపి ఎదుట లొంగిపోయిన తెలంగాణా చీఫ్ దామోదర్

## నేటితో 28 ఏళ్ల ఉద్యమానికి తెర

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



మావోయిస్టు అగ్రనేత తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కరావు ( దామోదర్ ) తెలంగాణా డిజిపి ఎదుట లొంగిపోయారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే బతుకమ్మ, ఎల్లయ్య కుమారుడైన బడే చొక్కారావు అలియాస్ దామోదర్తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఏటూరు నాగారం మండలం చిన్న బోయిపల్లిలో 10వ తరగతి పూర్తి చేసిన దామోదర్ ములుగు జిల్లా గోవిందరావుపేటలో ఇంటర్మీడియట్ చదువుతుండగా రాడికల్స్ స్టూడెంట్స్ యూనియన్ ప్రభావంతోపాటు అప్పటికే తన పెద్దనాన్న కుమారులు ఉద్యమంలో ఉండడంతో ఆకర్షితుడై1998లో పీపుల్స్ వార్ గ్రూపులో చేరారు.మొదట దళ సభ్యుడిగా ఎల్జీఎస్ కమాండర్ గా డిప్యూటీ కమాండర్ ఏటూరునాగారం ఏరియా కమిటీ కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేశారు. ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేయడంతో పాటు జిల్లా కమిటీ సభ్యుడిగా కొన సాగారు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ (కేకేడబ్ల్యూ) కార్యద ర్శిగా, ఉత్తర తెలంగాణ డివిజన్ కమిటీ కార్యదర్శిగా పనిచేశారు.ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పేల్చివేసిన ఘటనలో దామోదర్ ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాప నారాయణ అలియాస్ హరి భూషణ్ 2021 జూన్ 21 నకరోనాతో దండకారణ్యంలో మరణించారు.ఆ తర్వాత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎంపిక విషయంలో దామోదర్ తోపాటు మారో సీనియర్ నాయకుడు ఆజాద్ పోటీపడ్డారు.దీంతో కొన్నాళ్లు చంద్రన్న ను ఇంచార్జిగా కొనసాగించి తదనంతరం దామోదర్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. 2025 జనవరి 16న ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలో దామోదర్ జరిగిన ఎన్ కౌంటర్ మృతి చెందారన్న వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో ఆయన మరణించరని ఓ లేఖ విడుదల అయింది. అయితే, దామోదర్ ఎన్ కౌంటర్ ను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించలేదు.కాగా ఆయన ఎన్ కౌంటర్ నుంచి తప్పించుకున్నారని వార్తలు వచ్చాయి.దీంతో దామోదర్ సేఫ్ అని తేలింది. ఆయన తలపై ఛత్తీస్ గఢ్ లో రూ.50 లక్షలు, తెలంగాణలో రూ.25 లక్షల చొప్పున రివార్డులు ఉన్నాయి. అయితే, దామోదర్ భార్య సబిత 2018లో ఛత్తీస్గఢ్ జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయారు. అలాగే తన పెద్దనాన్న కుమారుడు, పెద్దన్న బడే నాగేశ్వర్రావు అలియాస్ ప్రభాకర్ 1998లో ఎన్ కౌంటర్ లో చనిపోయారు. మరో సోదరుడు బడే రాంబాబు పోలీసుల ఎదుట లొంగిపోయి అనారోగ్యంతో మృతి చెందారు. ఇంకో అన్న బడే మురళి ఐటీడీఏ టీచర్ గా పని చేస్తూ ఉద్యమంలో చేరారు. ఆయన కూడా ఎన్ కౌంటర్ మృతి చెందారు.దామోదర్ లొంగుబాటుతో తెలంగాణాలో మావోయిస్టు ఉద్యమ ప్రస్థానానికి తెరపడింది.మావోయిస్టు రహిత తెలంగాణా గా నిలవనుంది.

# క్రిప్టో కరెన్సీ మోసాలు రూ. 2వేల కోట్ల దందా

## లక్షలలో మోసపోయిన బాధితులు

## డిసెంబర్లో డబ్బులు ఇస్తామన్న నిర్వాహకులు

## డబ్బులు వస్తాయని నమ్మిన బాధితులు

## డబ్బులు ఇచ్చిన వారితో ఇబ్బందులు పడుతున్న బాధితులు

## అప్పులు పెరగడం అవమానాలు భరించలేక ఆత్మహత్యలు

## యాప్‌ల నిర్వహణపై ఒత్తిడి తేవాలని బాధితులు డిమాండ్

## బాధితులను ఆదుకోవాలని వితులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** క్రిప్టో కరెన్సీ డమ్మీ యాప్ ప్రభుత్వం దందాలు అనేకమంది కోట్లలో పెట్టుబడులు పెట్టి ఒకరితో ఒకరు పెట్టుబడులు పెట్టించి , యాప్లు మూతపడడంతో పెట్టిన డబ్బులు వస్తాయో లేదోనని ఆత్మహత్య చేసుకుంటున్నా ఈ అనేకంగా జరుగుతున్నాయి. ఈ క్రిప్టీ కరెన్సీలో డమ్మీ ఆఫ్ లా నుండి మెట్స్ఫండ్ ,యు బిట్టు, యూనిట్ మాటా జిల్లా జిల్లా నుండి సుమారు 2000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినారు. వీటికి జనాలు ఆకర్షితులై ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టినారు. కొంతమంది చేపిస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వెలుగు చూస్తున్న క్రిప్టో వస్తాయి అని తెలుపడంతో గ్రామీణ ప్రజ ల మొత్తంలో పెట్టుబడి పెట్టినారు జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. కొంతమంది మోసగాళ్లు క్రిప్టో కరెన్సీ పేరుతో యూనిట్ మెటా, యు బిట్, పండు, అనే పలు పేర్లు పెట్టి డిజిటల్ కరెన్సీ పేర్లు పెట్టి అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలకు తెలపడం తోపాటు తీవ్ర ప్రచారం చేశారు. వీరి మాటలు నమ్మిన నిరుద్యోగులు సామాన్య ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు పోలీస్ శాఖలోని అనేకమంది తో పాటు పలు రాజకీ యనాయకులు లక్షలు, కోట్లలో పెట్టుబడి పెట్టారు. అంతేకాకుండా వీరితోపాటు చైన్ సిస్టం వలే వీరు నుండి అనేకమందిని ఇందులో డబ్బులు కట్టించుకున్నారు. అధిక మొత్తంలో మందిని చేయించిన డబ్బులు పెట్టినా విదేశీ టూర్లు ఆఫర్లు పెట్టడంతో కొందరు భూములు అమ్ముకొని ఇల్లులు కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకొని మరికొందరు అప్పులు చేసి మరి డమ్మీ యాపులలో డబ్బులు పెట్టినారు. ఈ డిజిటల్ కరెన్సీ మోసాలు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభం కాగా సుమారు జగిత్యాల జిల్లాలో 2000 కోట్ల వరకు వ్యాపారం జరిగిందని బాధితులు పేర్కొంటున్నారు. ఆరు నెలల క్రితం నుండి ఈ డిజిటల్ కరెన్సీ యాపులు పనిచేయకపోవడంతో డబ్బులు పెట్టిన బాధితులు మోసపోయామని గ్రహించి డబ్బులు ఎవరికి ఇచ్చారో వారి ఇంటి వద్దకు వెళ్లి అడగడం ఘర్షణచేయడం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో రేపు మాపు ఇస్తామంటూ పేపర్లు రాసి ఇవ్వడం వరకు ఎలాంటి డబ్బులు ఇవ్వకపోవడంతో ఓపి కనశించిన బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారు. ఈ గిఫ్ట్ కరెన్సీ యాప్ లలో డబ్బులు పెట్టి డబ్బులు వస్తాయని నమ్మించి ఇతరుల దగ్గర ఈ యాప్ లో డబ్బులు పెట్టడంతో నెలల తరబడి డబ్బులు రాకపోవడం డబ్బులు ఇచ్చిన బాధితులు ప్రతిరోజు అడగడంతో జిల్లాలో ఈఇప్పటివరకు నలుగురు వరకు మృతిచెందగా ఇంకెంతమందికి ఇలాంటి పరిస్థితి తెలియడం లేదు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన రమణ అనే వ్యక్తి యూనిటిమెటా , మెటా పండు యాపులలో డబ్బులు కనిపెట్టడంతో పాటు ఇతరుల ఇతని ద్వారా సుమారు కోర్టులను డబ్బులు పెట్టగా కొద్దిరోజులు డబ్బులు వచ్చిన అనంతరం యాపులు చేసి పంపించు మూతపడడంతో ఈ యాప్ లాలో పెట్టిన వారు అడగడం తో అనేకమంది తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. శుద్ధపల్లి గ్రామానికి చెందిన రమణ రెండు రోజుల క్రితంటి తన వాహనంతో దరువు కెనాల్ లో పడడంతో ఆత్మహత్యనా లేదా ప్రమాదవశాత్తు జరిగిందా విషయం తెలియడం లేదు జిల్లాలో కొంతమంది మాత్రమే కూడా కోట్లలో డబ్బులు సంపాదించారని ఇతర ప్రాంతాలలో భూములు హైదరాబాదులో కోట్లు పెట్టి విల్లాలు, బంగ్లాలు కొనుగోలు చేశారని బాధితులు పేర్కొంటున్నారు. మోసం చేసి జల్సాలు చేస్తున్న పలువురిని అరెస్టు చేసి పూర్తిస్థాయిలో విచారిస్తే అనే కవిషయాలు బయటకు వస్తాయని వారి వద్దను న్నడబ్బును బాధితులకు ఇప్పించాలని లేనిచో ఆత్మహత్యల శరణ్యమని బాధితులు పేర్కొంటున్నారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని మడక గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో అదేవిధంగా ఎల్లమ్మ పట్నాల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని గ్రామ ప్రజలతో ఆప్యాయంగా కలిసిమెలిసి మాట్లాడారు అనంతరం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆరాధ్యదైవంగా పూజించే చల్లని తల్లి ఎల్లమ్మ అమ్మవారు గ్రామాలకు శాంతి, సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరారుఅదేవిధంగా గౌడ కులస్తుల సంక్షేమం కోసం గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో గౌడ సమాజానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు గౌడ



కులస్తుల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఓదెల బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గోపరపల్లి సర్పంచ్ రవి యాదవ్ గౌడ సంఘము నాయకులు రంగు కుమార్,కొక్కిస రామచందర్ గౌడ్,మ్యాడగోని మొగిలి, మ్యాడగోని రమేష్ గౌడ్,మహేష్,వీరస్వామి,శ్రీనివాస్ గౌడ్,ప్రశాంత్,కృష్ణ, ల స ్ ు వ ు య ్ ు ్య , కుమారస్వామి,పర్శరాములు,శ్యామ్,అజయ్,వినయ్,శ్రావణ్,సాగర్, రవి

# ఉప్పల్ వద్ద బొగ్గు లారీలు బీభత్సం

## ప్రజల ప్రాణాలకు ముప్పుగా బొగ్గు లారీలు

కమలాపూర్: ప్రభాతవార్త:





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ వద్దకు, భూపాలపల్లి నుంచి బొగ్గు డంపింగ్‌కు వెళ్తున్న లారీలు అధిక లోడుతో, అతి వేగంతో దూసుకెళ్తుండటంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మంగళవారం ఉప్పల్ గ్రామ పరిధిలో బొగ్గు లారీలు వేగంగా వెళ్లి రెండు కుక్కలపై నుంచి దూసుకెళ్లడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళనతో రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.గతంలో కూడా అధిక లోడుతో వస్తున్న బొగ్గు లారీ ఒక ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకోగా, అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇటువంటి సంఘటనలు పునరావృతమవుతుండటంతో ప్రజల్లో భయాందోళన పెరుగుతోంది.హుజురాబాద్–పరకాల ప్రధాన రహదారిపై, భూపాలపల్లి



నుంచి శనిగరం, లక్ష్మీ ్మపురం, కమలాపూర్, ఉప్పల్ వరకు బొగ్గు లారీలు అధిక లోడుతో రాకపోకలు సాగించడంతో రోడ్లు పూర్తిగా గుంతలమయ మయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.లారీలు వేగంగా వెళ్లేటప్పుడు వాటి నుంచి బొగ్గు రోడ్డుపై పడిపోవడంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. జారుడు బొగ్గు కారణంగా ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.దుమ్ము, బొగ్గు రేణువుల వల్ల ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.బొగ్గు రవాణా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, లారీల వేగాన్ని నియంత్రించాలని కోరుతున్నారు. అలాగే రోడ్లను వెంటనే మరమ్మతులు చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే ఉద్యమ బాట పట్టిస్తామని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ అక్రమ రవాణాపై వెంటనే నియంత్రణ తీసుకురావాలని కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

## -రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై రామగుండం ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 9 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు మంగళవారం హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, వారిలో 8 మందికి 16వేల రూపాయల జరిమానా విధించారు. కాగా, గతంలోనే ఒకసారి పట్టుబడి, మళ్లీ రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. శిక్ష పడిన వ్యక్తిని వెంటనే కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# రిటైర్డ్ ఉద్యోగి బొమ్మిడి భద్రయ్య మృతి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీకి చెందిన బొమ్మిడి భద్రయ్య(89) రిటైడ్ ఉద్యోగి,ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు మంగళవారం ఉదయం ఆయన ఎల్ఎండి (అలుగునూర్)లోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఎల్ఎండి కాలనీ లోని ఇరిగేషన్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా గతంలో వివిధ హోదాల్లో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, డిఏం,ట్రేసర్స్ అసోసియేషన్ ఉద్యోగ సంఘాలకు అధ్యక్ష,కార్యదర్శిగా వివిధ హోదాలో ఉద్యోగ పదవి బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా రిటైర్డ్ ఎంప్లాయిస్ కు అధ్యక్షులుగా నాయకత్వం వహించడం జరిగింది. మధ్యాహ్నం ఆయన భౌతిక గాయానికి అంత్యక్రి యలు నిర్వహించడం జరి గింది. బొమ్మిడి భద్రయ్య మృతి పట్ల ప్రజాప్ర తినిధులు నాయకులు, అవిశ్రాంత,ఉద్యోగ సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన భౌతిక గాయానికి ఘన నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా

## -12 ట్రాక్టర్లు సీజ్ : సిఐ నవీన్

కమలాపూర్: ప్రభాత వార్త:





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన దాడిలో 12 ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మానేరు వాగు నుంచి విలాసాగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఉప్పల్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు.అదేవిధంగా, కమలాపూర్ మండలం మర్రిపెల్లిగూడెం గ్రామ వాగు నుండి ఏడు ఇసుక ట్రాక్టర్లలో లలో అక్రమంగా హనుమకొండకు తరలిస్తుండగా వంగపెల్లి క్రాస్‌రోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 12 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు.ఈ విషయంపై సీఐ నవీన్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నామని తెలిపారు.ప్రజలు కూడా సహకరించి ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని కోరారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# అప్పుల వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



అప్పుల వేధింపులు, పదిమందిలో జరిగిన అవమానం ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. ఆర్థిక ఇబ్బందుల కంటే కూడా రుణదాతల దౌర్జన్యం భరించలేక ఓ మహిళ ఎస్సారెస్పీ కాలువలో దూకి బలవన్మరణానికి పాల్పడిన ఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన కనగాలా అనూష 40!!తన కుటుంబంతో కలిసి గత మూడేళ్లుగా జగిత్యాల నూకపల్లి అర్బన్ కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ అవసరాల కోసం ఆమె గతంలో కంకిపాడుకు చెందిన కొందరు వ్యక్తుల వద్ద డబ్బు అప్పుగా తీసుకుంది. మంగళవారం 2026 ఫిబ్రవరి 24 ఉదయం కంకిపాడుకు చెందిన ఇద్దరు మహిళలు,ఇద్దరు పురుషులు మొత్తం నలుగురు వ్యక్తులు అనూష ఇంటికి

# మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

-కేసులు నమోదు

-తప్పించుకున్న ఏడు ట్రాక్టర్లు

వీణ వంక, ప్రభాత వార్త

వీణ వంక మండలం కొండపాక మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచార మేరకు మంగళ వారం వీణ వంక పోలీస్ లు పట్టుకోవడానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన మిరియాల హరీష్ కు చెందిన టీ ఎస్ 22 జి 2056, కొల్లగిరి బుజ్జమ్మ కు చెందిన టి ఎస్ 02 యు డి 4422, కొల్లగిరి రఘు కు చెందిన టి ఎస్ 02 యు ఈ 0195 నెంబర్ గల ట్రాక్టర్లను ,ఎదురుగా వ స్తున్న మిగతా ఏడు ట్రాక్టర్లు తప్పించుకొన్నట్లు తెలిపారు.పై మూడు ట్రాక్టర్ల డ్రైవర్ల తో పాటు యజమానులపై కేసు లు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE
VI ADDITIONAL DISTRICT JUDGE,
RANGAREDDY DISTRICT:
AT KUKATPALLY
O.S. NO. 145 OF 2024

BETWEEN:
N.R. Constructions ...Plaintiff
AND
K.Narsa Reddy & Others ... Defendants

To,
Smt. Ponnamaneni Padma, W/o. Late Prakash Rao, Aged about 52 years, Occ: House-wife, Resident of H.NO. 10-1-389, Santosh Nagar, Karimnagar Town, Telangana – 505001.

Whereas the above named plaintiff filed a suit in O.S. No. 145 of 2024 along with IA No. 1302 of 2024 and IA No.1303 of 2024 before the Hon'ble VI Additional District Court, Rangareddy at Kukatpally, for declaration, cancellation of consequent sale deeds and other reliefs as the defendant Nos.8 to 20 started interfering with the peaceful possession of Suit Schedule Property of the plaintiff claiming to have purchased the same vide sale deed document' No. 16313/2023 dated 17.10.2023 and sale deed document No. 20334/2023 dated 18.12.2023 and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement 'that the said persons have left without intimation'. The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 05.12.2025 and posted matter to 06.03.2026.

You are therefore directed to appear before the Hon'ble Court in person or through a duly instructed Counsel on 06.03.2026 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.

//BY THE ORDER OF THE COURT//

M/s. L. Venkateshwar Rao,
L. Prasad Rao
Advocates
Flat No. 513, 5th Floor
Royal Pavilion Apartments
Ameerpet, Hyderabad – 016
Ph. No. 9848653438
Email: vrlawyers68@gmail.com

## గోదావరిఖనిలో హిజ్రాల రాష్ట్ర సమ్మేళనం

ఆటపాటల సందడి - అమ్మవారి పూజలతో ఉత్సవ వైభవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో తొలిసారిగా హిజ్రాల రాష్ట్ర స్థాయి పండుగ ఘనంగా నిర్వహించబడింది. రోజంతా ఆటపాటలు, నూతన వస్త్రాలంకరణ, అమ్మవారి పూజా మహోత్సవాలతో వేడుకలు ఆకట్టుకున్నాయి. గోదావరిఖని గంగానగర్‌లోని ఒక వేడుకల మందిరంలో మంగళవారం ఈ రాష్ట్ర సమ్మేళనం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500 మంది హిజ్రాలు తరలిరావడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. రంగురంగుల దుస్తులు, సంప్రదాయ అలంకరణలతో హాజరైన వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.అమ్మ తెలంగాణ రాష్ట్ర హిజ్రా సంఘం అధ్యక్షురాలు ఒరుగంటి లైలా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జానపద, సినీ గీతాలకు అనుగుణంగా నృత్యాలు ప్రదర్శించి హాజరైన వారిని అలరించారు. మునుపెన్నడూ లేనివిధంగా ఆటలు, పాటలు, సాంప్రదాయ వేడుకలు నిర్వహించారు.అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతి, ఐక్యత కోసం



ప్రార్థనలు చేశారు. కొత్త చీరల అలంకరణ కార్యక్రమం కూడా ఉత్సాహంగా సాగింది. పరస్పరం చీరలు కట్టుకుని ఆనందాన్ని పంచుకున్నారు. వేడుకల్లో భాగంగా సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివాని, భవానీ, లాస్య, సుప్పు, అనిత శ్రీ, సమ్మవ్వ తదితరులు పాల్గొన్నారు. హిజ్రా సమాజ ఐక్యతకు ఈ సమ్మేళనం వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. సమాజంలో గౌరవ స్థానం సాధించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మొత్తానికి గోదావరిఖనిలో తొలిసారిగా నిర్వహించిన ఈ రాష్ట్ర సమ్మేళనం హిజ్రాల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలతో రోజంతా సందడి వాతావరణం నెలకొంది.

## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆర్జీ2 జనరల్ మేనేజర్ ద్వారా సంస్థ సీఎండీకి వినతి పత్రాన్ని సమర్పించారు. గత రెండు సంవత్సరాలుగా అధికారుల సమస్యల పరిష్కారం కాకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ ఇండియా మాదిరిగానే సింగరేణిలోనూ పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని, 2022-23 మరియు 2023-24 సంవత్సరాలకు సంబంధించిన పీఆర్‌పి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కోల్ ఇండియాలో అమలవుతున్న అన్ని రకాల భత్యాలను సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ప్రకటించిన భత్యాలను అధికారులకు కూడా అమలు చేయాలని కోరారు. వీటితో పాటు పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని మరియు చార్జ్‌షీట్ వివాదాలను పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. ఈ సమస్యలు త్వరలో పరిష్కారం కాకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఆర్జీ 3 ఏరియా అధ్యక్షులు రాముడు, ఏరియా కార్యదర్శి సంజీవ్ కుమార్ తదితరులున్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం దర్శించుకుని, దేవాలయంలో నిర్వహించిన ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల తో పాటు స్థానికులు మంత్రికి ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే ఇంటర్ పరీక్షలు

ఐదు నిమిషాల ఆలస్యమైన పరీక్షకు అనుమతి

బి నారాయణ జిల్లా ఇంటర్ పరీక్షల కన్వీనర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రేపటి నుంచి 30 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. అయితే విద్యార్థులు వారి హాల్ టికెట్ లో సూచించిన కాలమానం ప్రకారం కంటే అరగంట ముందుగానే ఎగ్జామ్స్ సెంటర్లకు చేరుకోవాలని జిల్లా ఇంటర్ పరీక్షలు కన్వీనర్ బి నారాయణ సూచించారు, సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అదేవిధంగా ఎవరైనా విద్యార్థి పరీక్షలకు ఐదు నిమిషాలలో లేటుగా వచ్చిన పరీక్ష హాల్లో అనుమతించాలని సెంటర్ల యాజమాన్యానికి సూచించడమైనది. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం 7699 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 7424 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా విద్యార్థులను పరీక్ష హాలుకు అనుమతించాలని సూచించడమైనది.

## ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి సిబ్బందికి విధి హాజరు, ప్రయాణ భత్యాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ, మున్సిపల్, నగర పాలక సంస్థ ఎన్నికల విధుల్లో పాల్గొన్న సింగరేణి మినిస్టీరియల్, భద్రతా సిబ్బందికి విధి హాజరు (ఆన్ డ్యూటీ)తో పాటు ప్రయాణ భత్యాలు (టి.ఎ.డి.ఎ) మంజూరు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని ఏఐటియుసి ఆర్జీ-వన్ ప్రాంత సాధారణ మేనేజర్ కార్యాలయ విభాగ కార్యదర్శి ఇజ్జగిరి రాజు, ఎస్ అండ్ పి సి విభాగ కార్యదర్శి రెడ్డి వెంకటస్వామి సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.గతంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ, మున్సిపల్, నగర పాలక సంస్థ, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల సమయంలో విధుల్లో పాల్గొన్న సింగరేణి మినిస్టీరియల్, భద్రతా సిబ్బందికి విధి హాజరు, ప్రయాణ భత్యాలు మంజూరు చేయకుండా ప్రత్యేక కోడ్ కింద ప్రత్యేక సెలవుగా పరిగణించడంతో సిబ్బందికి నష్టాలు వాటిల్లాయని వారు గుర్తుచేశారు. దీనివల్ల వార్షిక సెలవులు తగ్గిపోవడంతో పాటు లాభ భాగస్వామ్య బోనస్ లెక్కల్లో హాజరు రోజుల సంఖ్య తగ్గి ఆర్థిక నష్టం ఎదురైందని తెలిపారు.

## జీవితం మీద విరక్తితో యువకుడి ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దురిశెట్టి రమేష్ (24)అను యువకుడు గత రెండు రోజుల నుండి మిస్సింగ్ కాబడి తిరిగి ఇంటికి రాలేదు. మంగళవారం రోజు ఉదయం అందాదా 9:30 గంటల ప్రాంతంలో కొండాపూర్ నుండి నవాబుపేట వెళ్లేదారిలో ఒక వ్యవసాయ బావి వద్ద అతని యొక్క బైక్ కనిపించగా, అనుమానం తో బావిలో చూడగా కనిపించకుండా పోయిన సదరు వ్యక్తి యొక్క చెప్పులు బావిలో తేలుతూ కనిపించాయి.అందులో గజ ఈతగాళ్ళ సహాయం తో వెతికి చూడగా కనబడకుండా పోయిన రమేష్ శవం దొరికినది. గత 15 రోజులుగా రమేష్ తీవ్ర మనస్తాపం చెంది జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా మృతుని సోదరుడు దురిశెట్టి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామ అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి పంపించనైనది అని ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన సర్పంచ్ మార్క రాజ్ కుమార్ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. గడిచిన నెల వ్యవధిలో చిగురుమామిడి మండలం లో జరిగిన మూడు ఆత్మహత్యలు చిన్న వయస్సు కలిగిన యువకులే కావడం అత్యంత బాధాకరం.

## హెల్మెట్‌పై అవగాహన కల్పించిన ఎస్సై

ఓదెల, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్.ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ బైక్ నడిపే వ్యక్తితో పాటు, వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించడం చట్టరీత్యా మరియు భద్రతా పరంగా అత్యవసరం. కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడానికి కాకుండా, ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లను మాత్రమే వాడాలని సూచించారు . వాహనంపై ప్రయాణించే నాలుగు ఏళ్ల దాటిన పిల్లలకు కూడా హెల్మెట్ ధరింపజేయాలని ఆయన సూచించారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్రమైన గాయాలు కాకుండా హెల్మెట్ కాపాడుతుందని,తద్వారా ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని వాహనదారులకు ప్రజలకు వివరించారు ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాము, రాజేందర్, రమేష్, గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మకొమురయ్య ఉప సర్పంచ్ రజినీకాంత్ గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని మడక గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమ మహోత్సవం, పట్నాల మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును నిర్వాహక కమిటీ శాలువాతో సత్కరించారు అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరి పైన ఉండాలని గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన ఎల్లమ్మ అమ్మవారు గ్రామాలకు శాంతి, సౌభాగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజలపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని తల్లిని ప్రార్థించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, స్థానిక నాయకులు గౌడ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై దృష్టి :సర్పంచ్ పాటకుల అనూష

**జూలపల్లి,ప్రభాతవార్త:** ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష అన్నారు.ఈ మేరకు మంగళవారం జూలపల్లి రెండవ వార్డులో గ్రామ సర్పంచ్ పాటకుల అనూష ఆధ్వర్యంలో జెసిబి యంత్రాన్ని ఉపయోగించి మురికి కాలువల శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.మురుగు నీరు నిలవకుండా,దోమల వ్యాప్తిని అరికట్టాలనే ఉద్దేశంతో కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగింపజేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.వారితో పాటు రెండవ వార్డు సభ్యులు మేర శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య,వార్డు సభ్యులు ఎండి. అంకూస్ సైతం పనుల తీరును పరిశీలించారు.గ్రామస్తులు మానుమండ్ల శ్రీనివాస్,మడ్లపెల్లి శ్రీనివాస్,భగవాన్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం అవసరమని,దీనివల్ల అంటువ్యాధుల ముప్పు తప్పుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ అధికారులకు సూచించారు.నిరంతరం గ్రామ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేస్తూ, ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ పనుల పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

### మెట్ పల్లిలో యువతకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** ఐక్యా మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ అన్నారు. మెట్ పల్లి ఐక్యా మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 22న మెట్ పల్లిలో చేపట్టిన ఓపెన్ ఉద్యోగ మేళకు హాజరై ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన పలువురు యువతకు మంగళవారం నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి మెట్ పల్లి ఐక్యా మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ లు విజయం సాధించగా మెట్ పల్లి ఐక్యా మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న సందర్భంగా యాసిన్, బిస్మిల్లాలను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఐక్యా మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా, అధ్యాపకులు పులిమామిడి ప్రవీణ్ కుమార్ (ఎంఏ ఇంగ్లీష్), నాయకులు మైలారపు రాంబాబు, కోట కిరణ్ కుమార్ (ప్రముఖ సామాజిక సేవకులు), సిబ్బంది డీ. మనోహర్, బీ. రాజేందర్, బీ. అఖిల, ఎం వేణు, బీ. మాధవి, పలువురు యువత పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

**మెట్‌పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



బంజారా సమాజం ఆరాధ్య దైవం, సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు మెట్పల్లి పట్టణంలో భక్తి, శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మెట్పల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గారు ముఖ్య అతిథిగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గారు మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మాత్రమే కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఆయన బోధించిన సత్యం, అహింస, సేవా భావం, సమానత్వం వంటి మహత్తర విలువలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పడంలో సేవాలాల్ మహారాజ్ సందేశాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే బంజారా సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాలలో మరింత ప్రోత్సాహం అందించేందుకు కృషి జరుగుతోందని చైర్మన్ గారు స్పష్టం చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నీతా, ఉచ్చవా కమిటీ చైర్మన్ జరుపుల రాయల్ నాయక్ , ప్రధాన కార్యదర్శి జరుపుల వసంత్,కోశాధికారి జరుపుల గోవింద్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్, టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు, సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, జవహర్ లాల్ నాయక్, కౌన్సిలర్ జరుపుల శ్రీకాంత్,ఉత్తమ్ నాయక్, రాజేందర్, రమేష్, భూమా నాయక్,అమృత్ లాల్ నాయక్, ప్రజాప్రతినిధులు, సమాజ పెద్దలు, యువత, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.

# మెట్‌పల్లిలో స్టడీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి సానుకూలత

**మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:**

మెట్‌పల్లి పట్టణంలోని మూడవ వార్డులో విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలన్న వినతిపై రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. మంగళవారం మూడవ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు మంత్రిని కలిసి వార్డులో స్టడీ సెంటర్ అవశ్యకతను వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుపేద విద్యార్థులకు, యువతకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కౌన్సిలర్ విజ్ఞప్తిపై మంత్రి తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఆర్‌డీవో తో ఫోన్లో మాట్లాడి, స్టడీ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి తగిన స్థలాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి త్వరితగతిన స్పందించడం పట్ల స్థానిక విద్యార్థులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు రాజ్యాంగ రక్షక దళ్ అధ్యక్షులు రేంజర్ల రాజేష్, సోమిడి సృజన్, ముతునూరి సురేష్, నరేష్, ఆనంద్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# మూడో వార్డులోని కాలువలకు, బోర్లకు నిధులు మంజూరుకై కమిషనర్‌కు వినతి

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



మెటుపల్లి పట్టణంలోని 3వ వార్డులోని ప్రధాన సమస్య అయిన నీటి కొరత తీవ్రంగా ఉన్నందున రాబోయే వేసవి కాలంలో తీవ్రత మరింత ఎక్కువ అవుతుందని దృశ్య 03 బోర్లు వేయించుటకై తగిన నిధులు మంజూరు చేయాలని మంగళవారం మూడో వార్డు ప్రజలు కమిషనర్ మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. 3వ వార్డ్ లోని ప్రధాన డ్రైనేజ్ సమస్య ప్యాట బాబయ్య ఇంటినుండి మొదలుకోని బర్ల సాయన్న ఇంటి వరకు గల డ్రైనేజీ , మరియు బర్ల రాజయ్య ఇంటి నుండి మెదలుకోని బర్ల దేవరాజు ఇంటి వకు డ్రైనెడి మంజూరు చేయగలరని వినతి పత్రంలో కోరారు. బోర్లకు గల ప్రదేశాలు బేదుగం బాబు ఇంటి వద్ద, లక్ష్మి నరసింహం స్వామి గుడి వద్ద, పోచమ్మ గుడి వద్ద,పైన పేర్కొన్న సమస్యలు తగిన నిధులు మంజూరు చేయించి 3 వ వార్డు ప్రాధాన సమస్యలు పరిష్కరించగలరని కోరరు. ఈ కార్యక్రమంలో బర్ల సూరి, బర్ల ప్రశాంత్, బర్ల అర్జున్, ఎర్ర మనిదీప్, తరి అక్షయ్,చెర్లపెల్లి పృథ్వి అంతడ్పుల రాము, పత్రి విజయ్ వై.ఎం.ఎస్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మైలారపు లింబాద్రికి ఆత్మీయ సన్మానం

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:**



ఇటీవల మెట్ పల్లి పురపాలక సంఘం చైర్మన్ గా ఆర్యవైశ్య సంఘ నాయకులు మైలారపు లింబాద్రి పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగం అజయ్ కుమార్ మంగళవారం శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కుల బందావులు పురపాలక సంఘం చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టడం మా కుల బందావులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పట్టణంలోని అన్ని వార్డుల్లో సుందరీకరణ వార్డులు గా తీర్చిదిద్దుతారనే ఆశాభా వాన్ని తెలియజేస్తున్నారని అన్నారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో మైలారపు రాంబాబు కడారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఐ ఐ టి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారం

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



అపెక్స్ ఐ ఐ టి ఫౌండేషన్ నిర్వహించిన పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం శ్రీ సూర్యోదయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భం గా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు కొమర జాహ్నవి పవిత్ర 9వ తరగతి జోనల్ రెండవ స్థానంలో మరియు బోడకుంట హిమనేష్ ఆరవ తరగతి రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవడం తో ఆనందం వ్యక్తపరిచారు. ఇట్టి విద్యార్థులకు నిన్న హైదరాబాద్ భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు మెడల్ మరియు ప్రతిభా పురస్కారం అందించడం జరిగిందని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనజీవన స్రవంతిలోకి దేవ్ జీ రావడం సంతోషదాయకం

### నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ (తిప్పిరి తిరుపతి) అడవి బాటను వదిలి జనజీవన స్రవంతిలోకి కలిసిపోవడానికి ముందుకు రావడం సంతోష దాయకమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. మావోయిస్టు అగ్రనేత లొంగుబాటును స్వాగతిస్తూ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముందు చూపును అభినందిస్తూ మంగళవారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు హర్షం వ్యక్తం చేశారు. 2019 నుంచి మావోయిస్టు పార్టీని కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుండగా ప్రస్తుతం చివరి దశకు చేరుకొని అగ్రనేతలను జనజీవన స్రవంతిలోకి కలిసేందుకు కృషి చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, కేంద్రమంత్రి అమిత్ షా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఏర్పాటుచేసిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల ఏర్పాటు ద్వారా విద్యార్థులలో సమయస్ఫూర్తి, సానుకూల దృక్పథం, శాస్త్రీయ వైఖరి, నైతిక విలువలు, సమాజ సేవ అందించాలన్న దృఢ సంకల్పం ఏర్పడుతుందని అన్నారు. ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ అమిద్ పాషా, కార్యదర్శి చంద్రశేఖర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి మరియు ప్రతిమ ఫౌండేషన్ వైద్య బృందం గ్రామంలోనే ప్రజలకు వైద్య సేవలు




అందించి ఉచిత మందుల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చి సేవలందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటరీలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ధర్మపురి లతోపాటు అధ్యాపక అధ్యాపకేతరలు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి హత్య నిందితులపై చర్యలు తీసుకోవాలి

రజక సంఘ నాయకులు రమేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



నాగర్ కర్నూల్ లో అగ్రకులాల చేతిలో చనిపోయిన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని అధిక సంఘ నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. చిన్నారి హత్య సంబంధించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, రజక సంఘం ఆధ్వర్యంలోఅంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెడ్డి కులం కాపాడడం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. చిన్నారి హత్యకు సంబంధించిన నిందితులను అందరిపై శిక్షి ంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

## కుల వివక్షతో పసికందు మృతికి కారకులైన వారిని శికించాలి

ముస్తాబాద్ ప్రభాత వార్త..



.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేరలో కుల వివక్షతో మహిళపై దాడి చేసి పసికందు మరణానికి కారకులైన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని మంగళవారం రోజున మండల కేంద్రంలో ని చాకలి ఐలమ్మ విగ్రహం ముందర బీసీ,ఎస్సీ సంఘాల ఆధ్వర్యములో నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.బీసీ దళిత కుటుంబానికి చెందిన పసికందుపై దాడి చేసి చంపడం ఎంత దుర్మార్గం మని,రాష్ట్రములో బీసీ,ఎస్సీ,ఎస్టీలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షి ంచాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమములో బీసీ,ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోమాజీ ప్యాక్స్ డైరెక్టర్ కట్ట పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామ గౌడ సంఘ సభ్యులు 50 కిలోల బియ్యాన్ని మంగళవారం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షులు అంతటి రమేష్,మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, అంతటి బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ లింగయ్య,సార రమేష్ చందు,పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ఎస్ బి ఐ గాంధీ చౌక్ బ్రాంచ్ లో ఉచిత వైద్య శిబిరం

...సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త




కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణం స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా గాంధీ చౌక్ బ్రాంచ్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 110 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు . ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... సిరిసిల్ల పట్టణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బ్రాంచ్ మేనేజర్ కరుణాకర్ , బ్యాంక్ ఉద్యోగులు ,మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్

## అయ్యప్ప స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ ధర్మశాస్త్ర మందిర ద్వితీయ కుంబాభిషేక రజతోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సహస్ర కళాభిషేకం, మహా మహా కుంభాభిషేకం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గురుస్వామి రాచ విద్యాసాగర్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కౌన్సిలర్ బొద్దుల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అద్దె ఇంట్లో వృద్ధురాలు మృతి



సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల అమానవీయ ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని మార్కండేయ వీధిలో మామిడాల వీరమ్మ (80) అనే వృద్ధురాలు మంగళవారం ఉదయం మృతి చెందింది. ఆ వీధిలోని ఓ ఇంట్లో వీరమ్మ గత కొంతకాలంగా కొడుకు బాలరాజ్‌తో కలిసి ఉంటున్నది. బాలరాజు టెక్స్‌టైల్ పార్కులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వీరమ్మ పెద్ద కొడుకు పాండు గతంలోనే చనిపోయాడు. భర్త విశ్వనాథం కూడా మృతిచెందాడు.బాలరాజు భార్యతో విడిగా ఉంటూ తల్లి వీరమ్మను చూసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థకు గురైన వీరమ్మ మృతిచెందింది. వీరమ్మ మృతిచెందిన విషయం ఇంటి యజమానికి తెలుపగా మృతదేహాన్ని ఇంట్లోకి అనుమతించలేదు. రోడ్డుపైనే ఉంచాలని చెప్పాడు. దాంతో చేసేదేమీ లేక రోడ్డుపైన ఓ బల్లపై మృతదేహాన్ని ఉంచారు. నిరుపేద నేత కుటుంబం కావడంతో కనీసం అంతక్రియలకు సైతం డబ్బు లేదని బాలరాజు విలపించాడు.వృద్ధురాలు మృతదేహం రోడ్డుపైనే ఉండటం, రోడ్డుపైనే బంధువుల రోధనలు, ధైన్య స్థితిని చూసి కాలనీవాసులు చలించిపోయారు. ఈ విషయం బీఆర్ఎస్ కౌన్సిలర్ అడిచెర్ల రూప సాయికుమార్ తెలిసింది. దాంతో రూప సాయికుమార్ వీరమ్మ ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. వృద్ధురాలు అంతక్రియలు తామే నిర్వహిస్తామని ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని అన్నారు.

## నిరుపయోగకంగా ఉన్న వైకుంఠ రథం

ముస్తాబాద్ ప్రభాత వార్త..



.గ్రామాల్లో శవాలను మోసుకెళ్లడనికి స్మశాన వాటికలు గ్రామానికి కిలోమీటరు దూరములో వున్నాయి.అంత దూరం అనారోగ్య కారణాలరీత్యా,కొన్ని రోజుల తర్వాత దొరికిన శవాలను,పోస్ట్ మార్టం చేసిన శవాలను మోయలంటే చాలా ఇబ్బందిగా వుంటుంది.ముస్తాబాద్ మండలములో వైకుంఠ రథాలు లేక పక్క మండలాల నుండి తీసుకువస్తున్నారు.పోత్గల్ లో మూలన పడ్డ వైకుంఠ రథాన్ని బాగు చేసి పెడితే ఈ దుస్థితి ఉండదంటున్నారు.కొన్ని గ్రామాల్లో వైకుంఠ రథాలకు దాతలు విరాళాలు ఇచ్చి చెపిస్తున్నారు.దాతలైన,ప్రభుత్వమైనా,ముందుకు వచ్చి గ్రామాగ్రమానికి ఒక వైకుంఠ రథం ఉండేలా చేస్తే ఈ సమస్య నుండి విముక్తి పొందవచ్చంటూన్నారు.ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని మూలన పడ్డ వైకుంఠ రథాన్ని బాగు చేస్తే మండల ప్రజలకు ఎంతో గాను దోహదపడుతుందని అంటున్నారు.

## దేవాలయ ఆవరణలో సీసీ కెమెరాల ఏర్పాటు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్,గ్రామ సర్పంచ్ మామిడి రాజు లు మంగళవారం సీసీ కెమెరాలను ప్రారంభించారు.గ్రామానికి చెందిన ముత్యం మల్లయ్య కుమారుడు ప్రశాంత్ అతని సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు విరాళంగా అందించడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,మాజీ అధ్యక్షులు అంతటి బాలయ్య, రాజయ్య, బందారి సత్తయ్య, మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, ముంజ భాస్కర్, బందారి శ్రీని

# ప్రకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

-ఎకరా 20 వేలు నష్టపరిహారం అందించాలి

-బడ్జెట్ సమావేశంలో పంట నష్టం..రైతు భరోసా పై నిర్ణయం తీసుకోవాలి

-ఫిబ్రవరి చివర్లో రైతు భరోసా అందించాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:



ఆరుకాలం కష్టపడి పండించిన పంట కోతకు వచ్చే దశలో పకృతి వైపరీత్యంతో అకాల వర్షం, ఈదురు కాలులతో పంట నష్టపోయిన మొక్కజొన్న, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఈదురు గాలులు, అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న, మామిడి పంటలను రాయికల్ మండలంలోని రామజిపేట్ గ్రామంలో మంగళవారం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. అనంతరం రాయికల్ పట్టణంలో



ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ పంట నష్ట భీమ పథకం అమలు లేనందున పకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ అంశం మాత్రమేనని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు కలిగే రైతు భరోసా నిధులు ఈనెల ఫిబ్రవరి చివర్లో విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ కాబట్టి రైతుల పక్షాణ దృష్టి సాధించి దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు తంగేళ్ల రమేష్, ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, కడకుంట్ల నరేష్, మున్నా, ఎద్దండి లింగారెడ్డి, బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బత్తిని భూమయ్య, షాకీర్, మండ రమేష్, నాగరాజు, రాజీవ్, శివ, రాజారెడ్డి, హరీష్, సుదీర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

ఖ- ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

-మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామంలోని రైతులు రాజేందర్, వెంకట స్వామిలకు చెందిన మొక్కజొన్న పంట వర్షం ధాటికి నేలవాలింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులకు అపార నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం పండుగలా సాగిందని ఆమె గుర్తు



చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం రైతుబంధు సకాలంలో అందక ఎరువులు, కరెంటు సరఫరాలోతీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ప్రభుత్వ వైఫల్యాలకు తోడు ప్రకృతి కూడా పగబట్టినట్లుగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనందరావు, మాజీ సర్పంచ్ ఎల్ల రాజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి శ్రీను, వార్డు మెంబర్ బొల్లారం ముత్యం, బాలే చందు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట గంగరాజం, యూత్ అధ్యక్షులు బడుగు గోపాల్, కుంట వెంకన్న, చింతలపల్లి దేవన్న, దాసరి నరసయ్య, అల్లం నాగ స్వామి, ఒగులపు రాజేందర్, చిన్న కోల నరేష్ ఇతర రైతులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్‌లో గల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా జీవితంలో మొట్టమొదటి కీలక ఘట్టంగా నిలిచే ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ.. చిన్నారుల విద్యలో గ్రాడ్యుయేషన్ డే ఒక ప్రత్యేకమైన అనుభూతి అని, ఇది వారి జీవితంలో మరపురాని జ్ఞాపకంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. చిన్నప్పుడే ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగురంగుల వేషధారణలో అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్ని చిన్ని ఉపన్యాసాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రదర్శనలో పిల్లల ప్రతిభ స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయబృందం, ఫిరోజు, జానకీ రాము, దివ్య, ప్రవుల, స్వప్న, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## క్రీడల్లో రాణించిన విద్యుత్ ఉద్యోగులను అభినందించిన జగిత్యాల జిల్లా ఎస్.ఈ సుదర్శనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఈ నెల 17, 19 తేదీల్లో నిర్వహించిన ఆటల్లో ఉత్తమ ప్రతిబ కనబరిచి ఉమ్మడి కరీం నగర్ జిల్లాకు మెడల్స్ తీసుకొచ్చిన జగి త్యాల జిల్లా విద్యుత్ ఉద్యోగులను జిల్లా సూపరిం టెండెంట్ ఇంజనీర్ సుదర్శనం అభినందించారు. ఉద్యో గంలో రాణిస్తూ క్రీడల్లో కూడా ముందజలో ఉండటం చాలా సంతోషం అని , జాతీయ స్థాయిలో పోటీలకు కూడా మంచి ప్రతిభ కనబర్చాలని మా నుండి కూడా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.



## విద్యార్థులు ఆందోళనచెందవద్దు : కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకో వాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పారు.

# జగిత్యాల వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసింది

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో నిన్న కురిసిన వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంట మరియు మామిడి తోటలను రైతులు మరియు బీఆర్ఎస్ నాయకులతో కలిసి తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో మొక్కజొన్న మరియు మామిడి తోట పంటలకు నష్టం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని రైతులకు సరైన సమయానికి రైతుబంధు నీరు 24 గంటల కరెంటు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. రైతు ద్రోహి ప్రభుత్వం గా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పంట నష్ట పరిహారాన్ని రైతులకు వెంటనే అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు బీఆర్ఎస్ నాయకులు రామపతి రావు రాజేందర్ గౌడ్ ప్రశాంత్ రావు సత్యం గౌడ్ గంగారం లక్ష్మణ్ కన్నాక మహేందర్ గడ్డం మల్లారెడ్డి నరేష్ రైతులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

బీర్‌పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండల వ్యవ సాయ అధికారి నీల తిరుపతి ఆధ్వర్యంలో ఆత్మ వారి సౌజన్యంతో మండ లము లోని అన్ని గ్రామాల రైతులకు " భూసార పరీక్షలు గురించి"మరియు "ఎరువుల వాడకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఏవో రైతులకు భూసార పరీక్షలు ఏ విధంగా చేసుకోవాలో, వాటి వలన కలిగే లాభాలు నష్టాలు వివరించడం తో పాటు, భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని మోతాదుకు మించి వాడితే పంటల లో చీడపీడల సమస్య మరియు రోగాల భారిన పడతాయని తెలిపారు. పంట మార్పిడి చేసుకోవాలనీ సేంద్రీయ ఎరువుల వాడకం పెంచుకొని రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని రైతుల కోసం సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అయ్యోరీ వినోద్, వడ్లూరి శిరీష మరియు మండలమూలోనీ వివిధ గ్రామాల రైతులు , మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాబోయే 100 డేస్ హెల్త్ క్యాంపెయిన్ (మార్చి 2 నుండి జూన్ 9 వరకు) నిర్వహణలో భాగంగా పాఠశాల ఆధారిత ఆరోగ్య కార్యకలాపాలపై ఆర్‌బీఎస్కే బృందాలకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సీపీఆర్ శిక్షణా కార్యక్రమమును నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందిన ఆర్‌బీఎస్కే బృందాలు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సీపీఆర్ ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే ఈ విద్యను అందరికీ చేరవేయాలని సూచించారు.

# గిడ్డంగుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్-ప్రభాతవార్త:**

రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగుల (గోదాముల)ల నిర్మాణాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 18,300 మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అధిక సామర్థం గల గోదాములతోపాటు ఆధునిక గోదాముల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వీటిని నిర్మాణాలకు పూనుకున్నదని చెప్పారు. ఆహార ఉత్పత్తుల దిగుబడులకు అనుగుణంగా వ్యవసాయ మార్కెట్ స్థలాల్లో గోదాములను నిర్మిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణాలో అత్యధికంగా అత్యధికంగా వరి పండించే జిల్లాల్లో కరీంనగర్ ఒకటని, దిగుబడులకు తగ్గట్టుగా గోదాములు అందుబాటులో ఉండాలన్నారు. ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు రామకృష్ణ కాలనీలో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గోదాం నిర్మించాల్సిన అవసరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ 19 కోట్ల రూపాయల మంజూరు చేశారన్నారు. అంతకు ముందు



గోదాముల నిర్మాణాలకు అవసరమైన ఎస్సారెస్పీ స్థలం కేటాయింపు కోసం రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. ఉత్తమ్, తుమ్మల, రాయల కృషి వల్లనే ఇక్కడ గోదాం సాధ్యమైందన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో గిడ్డంగుల నిర్మాణాలు చేపడతున్నామన్నారు. నిర్మాణ పనుల వేగం పెంచడమే కాకుండా పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ప్రమాణాలు పాటించని వారిపై ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొమ్మెర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు వెలుగులు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు తొంగిచూస్తాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం నుస్తు లాపూర్ గ్రామంలో జరిగిన తమ్మనవేణి మల్లమ్మ, పుట్ట స్వరూప, పుల్లీ బేగం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంతో కాలంగా నిరుపేదలు సొంతింటి కల కోసం ఎదురు చూస్తున్నారని, ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కలను సాకారం చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదల ఆత్మగౌరవాన్ని ప్రభుత్వం పెంచిందన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తికావస్తున్నాయని, పూర్తయిన ఇళ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగం పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నవాబ్ ఇబ్రహీం షేక్, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్రా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగినేని కొండల్ రావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్లు నూనె సురేష్, దాడి మొండయ్య, టి.స్వరూప, ఆవుల నర్సయ్య, నిసర్, తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు...అందుబాటులో 1510 మెట్రిక్ టన్నుల యూరియా

## -జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాగ్యలక్ష్మి

**మానకొండూర్, ప్రభాతవార్త:**

జిల్లాలో 1510 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవద్దని ఆన్ లైన్ ద్వారా రైతులు బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..కరీంనగర్ జిల్లాలో జనవరి 31 తేదీ నుండి యూరియా యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయనీ అధికారీ తెలిపారు. . యూరియా యాప్ లో ప్రతి మండలం లో ఉన్న డీలర్ వద్ద యూరియా ఎంత అందుబాటులో ఉన్నదో సమాచారం ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులు సమీప డీలర్ల వద్ద సాగు భూమికి అవసరమైన యూరియా ను ముందుగా బుక్ చేసుకుని 24 గంటల లోపు బుకింగ్ ఐడి ఆధారంగా యూరియా కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఆధార్ ధ్రువీకరణ తో పాటు భూమి యజమాని వివరాలు నమోదు చేసి కౌలు రైతులు కూడా యూరియా బుక్ చేసుకోవచ్చని తెలిపారు . పట్టా పాస్ బుక్ లేని రైతులు తమ ఆధీనంలో ఉన్న సాగు భూమి వివరాలను మండల



వ్యవసాయ అధికారీ కి సమర్పించి యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. తొలి విడత లో యూరియా కొనుగోలు చేసిన రైతులు మళ్ళీ 15 రోజుల తరువాత మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఈ యాప్ ద్వారా సముచితంగా పారదర్శకముగ యూరియా పంపిణీ జరుగుతుం దన్నారు . సమతుల ఎరువుల వినియోగం వీలు కలిగి పర్యా వరణ పరిరక్షణను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యాప్ ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంభమైన నుండి 84663 మంది రైతులు 301479 యూరియా బస్తాలను బుక్ చేసుకొని 269215 బస్తాలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోనీ రైతులందరూ యూరియా దొరకదని ఆందోళన చెంది కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సంప్రదించాలని తెలిపారు.

# సర్పంచుల శిక్షణా కార్యక్రమం ముగింపు

## -సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లి స్థానిక మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన రెండో దశ ఐదు రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఒక గొప్ప అవకాశమని, రాబోయే ఐదేళ్లూ గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంథర్‌గావ్, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, మంథని, ముత్తారం, రామగిరి మండలాల సర్పంచులు పాల్గొన్నారు. శిక్షకులుగా డీఎల్పీఓలు దేవకి దేవి, కోమురయ్య, టీఓటీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు వ్యవహరించి పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పించారు.





# కరీంనగర్ వార్త

# శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు భూమి కేటాయింపు

## -సాంకేతిక విద్యార్థుల కష్టాలకు ఇక సెలవు

## -వైస్ చాన్సలర్ ఉమేశ్ కుమార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

తెలంగాణ కాబినెట్ 36 ఎకరాల భూమిని శాతవాహన యూనివర్సిటీ సాంకేతిక కళాశాలకు కేటాయించిందనీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు.. ఈ భూమిలో నూతన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కళాశాల ద్వారా హుస్నాబాద్ పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానుందనీ పేర్కొన్నారు. సాంకేతిక విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుందన్నారు. స్థానిక యువతకు మెరుగైన విద్యావకాశాలు కల్పించడమే కాకుండా, నూతన విద్యా కేంద్రంగా విద్యారంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సహకారం అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మంత్రివర్గ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు వైస్ చాన్సలర్ తెలియజేశారు.

# వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్ గౌడ్

**మానకొండూర్: ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మూల కరుణాకర్ గౌడ్ ను నియమిస్తూ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా ముల్కల శ్రావణిని నియమించారు. ఈ సందర్భంగా అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లా డుతూ..వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలన్నారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ లకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మూల కరుణాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన సమిండ్ల వాని శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరసింగరావు ఉన్నారు.



# ప్రజా సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### -- మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కాయిత రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుహాసిని ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... ప్రతిరోజు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని జర్నలిస్టులు వెలికి తీస్తారని అన్నారు. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక వృత్తి జర్నలిజమే అని అన్నారు. సమస్యలను వెలికి తెచ్చి ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులు ఉన్నారని అన్నారు. జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ రాజపల్లి సర్పంచ్ గా ఎన్నికైన కటుకూరి మల్లారెడ్డి, గత నాలుగు సార్లు కౌన్సిలర్ గా గెలుపొందిన కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి కౌన్సిలర్ గా గెలుపొందిన గోస్కుల రాజ్ కుమార్, చెల్పూర్ వార్డు సభ్యునిగా ఎన్నికైన వేల్పుల సునీల్ కుమార్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ జర్నలిస్టులు తిరునగరి ఆంజనేయస్వామి, పరాంకుశం కిరణ్ కుమార్, నంబి భరణి కుమార్, చిలుకమారి సత్యరాజ్, కేదాసి శ్రీధర్, పిల్లల సతీష్, మాచర్ల రాజు, సమ్మెట సతీష్, పబ్బ తిరుపతి, టేకుల సాగర్, గోపగాని మహేష్, కేషబోయిన స్వామి, ఎడ్ల కుమార్, ఫహీం, నిమ్మటూరి సాయికృష్ణ, ముస్కె శ్రీనివాస్, పోతరాజు సంపత్, నాగవెల్లి రాజు, భారత రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### -- 19వ వార్డు చైర్‌పర్సన్ పర్యటన....

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 19వ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. మంగళవారం 19 వ వార్డులో ఆమె పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజ్ కుమార్, ప్రజలు పాల్గొన్నారు.

# వార్డ్ మెంబర్లకు శిక్షణ

### గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలి..

### ఎంపీడీవో బాబు..





**కమలాపూర్: ప్రభాతవార్త.** కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె.బాబు మంగళవారం కమలాపూర్ గ్రామంలోని రైతు వేదిక యందు మండలంలోని వార్డ్ మెంబర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, వార్డ్ మెంబర్ లందరూ కూడా మండలంలో జరిగే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై, పలు అంశాలను అవగాహన చేసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ పంచాయతీకి గల అధికారాలు, వార్డ్ మెంబర్ల యొక్క పాత్ర, తమ వార్డును అభివృద్ధి చేసుకోవడంలో సహకరిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కూడా సహకరించాలని తెలిపారు. వీరి పదవి కాలంలో తప్పనిసరిగా వారి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీ గా తయారయ్యే విధంగా చేయుటంలో నూటికి నూరు శాతం సహకరించాలని కోరారు. వార్డ్ మెంబర్లు శిక్షణ కార్యక్రమంలో వారికి గల సందేహాలను నివృత్తి చేసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి తద్వారా కమలాపూర్ మండలం జిల్లాలు అభివృద్ధి పదంలో నడిపించే విధంగా వారు సహకరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఎల్పిఓ గంగా భవాని, రవిబాబు,ఏపీఓ రమేష్, శిక్షకులుగా శ్రీనివాస్, రాజ్ కుమార్, శరత్, వెంకటేష్, మొదలగువారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతీల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం వార్డ్ మెంబర్లకు గ్రామపంచాయతీ అభివృద్ధిలో వారి పాత్ర, అధికారాలు, బాధ్యతల గురించి అవగాహన కల్పించడంలో సహాయపడిందని, ఇది గ్రామపంచాయతీల అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు జాగృతి...

### బ్యాంక్ లల్లోనే లావాదేవీలు చేయాలి: సర్పంచ్.



**కమలపూర్: ప్రభాత వార్త.** మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విఐడిఎస్ సంస్థ, హన్మకొండ కలెక్టరేట్, లీడ్ బ్యాంక్ ఆఫీస్ ఆధ్వర్యంలో బ్యాంక్ ల పై అవగాహనా కార్యక్రమం గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, సైబర్ నేరాలపట్ల గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అన్నారు. ఏపీకే, ఫైల్స్ ని ఓపెన్ చేయొద్దని సూచించారు. బ్యాంక్ లలోనే లావాదేవీలు చేయాలన్నారు. డిజిటల్ లాంటి నకిలీ కాల్స్ వస్తే, తొందరపడకుండా, వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలుపుతూ మన గ్రామాన్ని సైబర్ నేరాల నుండి రక్షించుకోవాలి" అని సూచించారు. కౌన్సిలర్ నిమ్మల వెంకటేష్ మాట్లాడుతూ, "డిజిటల్ అరెస్ట్ గురించి తెలియజేసారు. బ్యాంక్ లల్లోనే లావాదేవీలు చేయాలి. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే, మనం జాగ్రత్తగా ఉండాలన్నారు. మన గ్రామ ప్రజలందరూ సైబర్ నేరాల గురించి తెలుసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ పాక మమత నాగరాజు, వార్డు సభ్యులు పిల్లల రాజు, బయగాని సుమంత్, పాక రాజు, నడ్డునూరి శివ, గుడికందుల మధు, సిఎఫ్ఎల్, కౌన్సిలర్స్ పెద్దపెల్లోజు సౌమ్య, యాటాల శ్రీకాంత్, బ్యాంకు బీసీలు బండి జయ, కుమ్మరి బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇంటి స్థలాల ప్రకటన పట్ల హర్షం

### జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** ఉద్యమకారులకు ఇంటి స్థలాల ప్రకటన పట్ల ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాదులో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ఉద్యమకారులను ఈ నెలలోనే తీపి కబురు వినిపిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా నిన్న హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన పిటిషన్ పై హైకోర్టులో ఇంటి స్థలాలు, పెన్షన్ జడ్జిమెంట్ అనుకూలంగా రావడం శుభసూచికమని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి తీర్పు రావడం పై తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇంకా రావాల్సిన పథకాలు ఒక్కొక్కటి త్వరలో ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమార్ స్వామి, పాకాల మల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైకుంఠం, ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు, బాబురావు, మిల్కూరి మల్లారెడ్డి, నాగిరెడ్డి, కూనమల్ల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లాడి మల్లారెడ్డి, నీల నాగరాజు, కనవేని సతీష్, అక్కపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



# ట్రాఫిక్ రూల్స్ పాటించండి, ప్రమాదాలను నివారించండి..



**కమలాపూర్: ప్రభాత వార్త.** మంగళవారం కమలాపూర్ మండలంలో, వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు అలైవ్, అరైవ్, ప్రోగ్రాం లో భాగంగా కమలాపూర్ బస్టాండు దగ్గర రోడ్డు భద్రతలో పాటించాల్సినటువంటి విషయములు, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, ట్రాఫిక్ రూల్స్ , ప్రమాదాల నివారణ గురించి కమలాపూర్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మాట్లాడుతూ, రోడ్డు భద్రత చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో కమలాపూర్ ఎస్హెచ్ఓ సీఐ నవీన్ , ఎస్సైలు వీ.ధిలీప్, ఏ. మధు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, యువతకు పోలీసు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మక్క జాతరలో ఎమ్మెల్యే అరెస్ట్‌పై సి ఐ డి అధికారుల విచారణ.



**వీణ వంక, ప్రభాత వార్త:** వీణ వంక మండల కేంద్రంలో గత నెలలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ ల మధ్య జరిగిన వాగ్వాదం అరెస్ట్ ల పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేయగా, ఆయన ఆదేశానుసారం వీణవంక సమ్మక్క సారలమ్మ ల గద్దె ల వద్ద సిఐడి డిఎస్పీ రంగ స్వామి బృందం విచారణ జరపారు. ఈ సందర్భంగా సమ్మక్క గద్దెల సమీపాన ఇండ్ల యజమానులను, జాతర లో షాపు లు ఏర్పాటు చేసుకొన్న చిరు వ్యాపారులను, గ్రామస్థులను సిఐడి అధికారులు విడి విడిగా విచారించారు. జాతర ప్రదేశాలను, జాతరలో జరిగిన సన్నీ వేషాలను వీడియోలో పరిశీలించారు. ఈ విచారణ నివేదికను ఉన్నత అధికారులకు డీఎస్పీ రంగ స్వామి తెలిపారు. ఈ విచారణలో ఎ సి పి మాధవి, సి ఐ లక్ష్మీ నారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 26న వాహన డ్రైవర్లకు సిపి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** ఈనెల 26న గురువారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో మోటారు వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందనీ జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు అందరికీ ఉచితంగా కంటి పరీక్ష నిర్వహించి అవసరం ఉన్నవారికి కళ్ళజోడు కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేస్తామని జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహన డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సీఐ కోరారు.

# మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలి

### కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ) బి. ప్రకాష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిపిఓలు, ఆర్.ఐలకు ఈ యాప్ పనితీరుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజలకు ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మరింత వేగంగా, పారదర్శకంగా జారీ చేసేందుకు ప్రభుత్వం ఈ కొత్త మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. త్వరలోనే ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రారంభం కానుందని వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్.ఐలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది సాంకేతికతపై పట్టు సాధించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తమ



లాగిన్‌కు వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని (డిస్పోస్) ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఈ.డి.ఎం కవిత సిబ్బందికి మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్ ఎలా ఉపయోగించాలి, దరఖాస్తులను ఎలా ప్రాసెస్ చేయాలి అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విస్తృతంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### సీఎస్ కె.రామకృష్ణారావు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ థియరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని, సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాల సీల్ ఓపెన్ చేయాలని సూచించారు. విద్యార్థుల కోసం పరీక్షా సమయానికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ప్రతి కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు మరియు పారిశుద్ధ్య వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండల దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద ఓఆరఎస్ ప్యాకెట్లు, మందులతో పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి

### హెల్మెట్ ధరించని వారికి సీపీ అంబర్ కిషోర్ ఝా హెల్మెట్ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రహదారిపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ప్రాణ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే అరైవ్‌అలైవ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ, హెల్మెట్ ధరించి నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించగా, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి స్వయంగా హెల్మెట్లను పంపిణీ చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు చలాన్లు విధిస్తున్నారంటే అది ప్రభుత్వ లాభం కోసం కాదని, ప్రమాదం జరిగినప్పుడు వాహనదారుడి ప్రాణం కాపాడాలనే ఉద్దేశంతోనేనని స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించి ప్రమాదానికి గురైతే ఆ వ్యక్తితో పాటు వారి కుటుంబం కూడా రోడ్డున పడుతుందని



ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం హెల్మెట్ ధరించడమే కాకుండా, సేఫ్టీ లాక్ తప్పనిసరిగా బిగించాలని, తమ బంధుమిత్రులకు కూడా హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సై రమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులున్నారు.

# కూలీల సమస్యలు పరిష్కరిస్తాం

### వేసవిలో కూలీలకు ఇబ్బంది కలగనివ్వం

### తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:



కూలీల సమస్యలు పరిష్కరిస్తాం అని ఉపాధి హామీ కూలీలకు తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ హామీ ఇచ్చారు.ఈ మేరకు మంగళవారం సర్పంచ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన సర్పంచ్, కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కూలీలు ఇబ్బంది పడకుండా పని ప్రదేశంలో త్రాగునీరు,నీడ వంటి కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.ప్రతి కూలీకి నిర్ణీత పనిదినాలు కల్పించడంతో పాటు, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన చోట ప్రథమ చికిత్స కిట్‌లను అందుబాటులో ఉంచాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

### సర్పంచ్ గద్దల రాజశేఖర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని కాసుపల్లి సర్పంచ్ గద్దల రాజశేఖర్ అన్నారు. మండలంలోని కాసులపల్లి గ్రామంలో సమస్యల పరిష్కారం దిశగా సర్పంచ్ గద్దల రాజశేఖర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. మంగళవారం గ్రామంలోని వైకుంఠ ధామం వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడం, వీధి దీపాలు, బోర్ల మరమ్మత్తులు వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు సరిచేయడం నా బాధ్యతని, ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడతానన్నారు. గ్రామంలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను కూడా వదిలిపెట్టకుండా తక్షణమే పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అహ్మద్, పాలకవర్గం సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ

### అధికారుల అండతో అధికార పార్టీ అక్రమాలు

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీ అండతో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని బిఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి సమర్పించిన ఫిర్యాదులో ఆయన అనేక సంచలన విషయాలను వెల్లడించారు. ప్రధానంగా 4, 9, 12, 13, 17, 37, 39, 45, 50, 52, 56, 57, 59 వంటి అనేక డివిజన్లలో ఓటర్లకు ఇచ్చిన బ్యాలెట్ పత్రాల వరుస క్రమ సంఖ్యలకు, పోలైన బ్యాలెట్లకు అసలు పొంతన లేదని ఆయన ఆధారాలతో సహా ఎత్తిచూపారు. అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు. కొన్ని డివిజన్లలో బ్యాలెట్ పత్రాలపై అధికారుల సంతకాలు లేకపోవడం, మరికొన్ని చోట్ల కేవలం కాంగ్రెస్ అభ్యర్థులను మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించి బిఆర్ ఎస్ అభ్యర్థులను అడ్డుకోవడం వంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా 56వ డివిజన్‌లో బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన తర్వాత సుమారు రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేసి, ఆ సమయంలో అధికార పార్టీ వారు అక్రమాలకు పాల్పడ్డారని, అందుకే కౌంటింగ్‌లో ఒక బాక్సులో కేవలం అధికార పార్టీ ఓట్లే వచ్చాయని ఆరోపించారు. అలాగే 57వ డివిజన్‌లో ఓటరు జాబితాలో పేర్లు లేని వారితో కూడా దాదాపు 100 వరకు దొంగ ఓట్లు వేయించారని, 59వ డివిజన్‌లో పోలైన ఓట్లకు, లెక్కింపులో వచ్చిన ఓట్లకు తేడా ఉందని పేర్కొన్నారు. ఈ అక్రమాల వల్ల 2, 3, 4, 5, 7, 8, 9, 11, 12, 13, 14, 17, 18, 19, 21, 22, 23, 24, 25, 27, 30, 32, 34, 35, 37, 38, 39, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 52, 53, 54, 56, 57, 59 వంటి 43 డివిజన్లలో తమ పార్టీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని కోరుకంటి చందర్ వివరించారు. తక్షణమే ఈ అక్రమాలపై విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఆయా డివిజన్లలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.



## రజకులపై దాడికి నిరసనగా ధర్నా

రామడుగు, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజకులపై అగ్రవర్ణ కులాల దాడిని నిరసిస్తూ.. రామడుగు మండల కేంద్రంలో మంగళవారం వివిధ మండలాల రజక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పోలీసులు వచ్చి ఆందోళన కారులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాలరజక సంఘం అధ్యక్షులు మల్లేశంరాజేశం రమేష్ లు మాట్లాడుతూ రజకులపై దాడి చేసి చిన్నారిని చంపేసిన ఘటన హేయనీయమని దోషులను వెంటనే శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. రామడుగు గంగాధర పెగడపల్లి మండలాల అధ్యక్షులు ఎడవెల్లి మల్లేశం రాగల్ల రమేష్ లింగంపల్లి రాజేశం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ నివారణకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు




మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని నూకపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పలువురు రామన్నపేట ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడంతో, స్పందించిన రామన్నపేట విద్యుత్ ఆకునూరి శ్రీనివాస్ గ్రామంలో 25 కె.వి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించి, ఈ మేరకు గ్రామస్తుల సమక్షంలో ట్రాన్స్ఫార్మర్ను మంగళవారం ప్రారంభించారు, తమ సమస్యను పరిష్కరించిన ఏఈ శ్రీనివాసు ను పలువురు కృతజ్ఞతలు తెలిపారు,

## రైతులు భూసార కార్డు ప్రయోజనాలు పొందాలి

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని మానాల రైతు వేదికలోమంగళవారం రసాయన ఎరువులు, భూసార పరీక్షలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు, రైతులు తప్పనిసరిగా తమ భూమిలోని మట్టి నమూనాలను సేకరించుకుని దగ్గరలో గల కెవికె లేదా వ్యవసాయ పరిశోధన కేంద్రం లేదా వైఎస్ఆర్ శాఖ ఇచ్చిన భూసార పరీక్షలకు అందజేయాలని, భూసార పరీక్షల అనంతరం రైతులకు అందజేసే భూసార కార్డు లో భూమిలో ఏ పోషకాలు ఎక్కువ లేదా తక్కువ ఉన్నది తెలియజేయడం జరుగుతుందని, దీని ఆధారంగా రైతులు వివిధ పంటలకు సిఫారసు చేసిన రసాయనకై ఎరువులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు, దీనివల్ల అధిక దిగుబడులతో పాటు ఎరువుల దుర్వినియోగం తగ్గుతుందన్నారు, కార్యక్రమంలో ఏఈఓ మంజుల, శ్రీలేఖ తోపాటు రైతులు పాల్గొన్నారు,



## వేధింపులు భరించలేక కెనాల్‌లో దూకి మహిళ ఆత్మహత్య

మల్యాల /ప్రభాతవార్త



నూక పల్లి అర్బన్ కాలనీకి చెందిన కనగల అనూష (39)మంగళవారం అప్పు ఇచ్చిన వారి వేధింపులు భరించలేక రాజారం కాకతీయ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, భర్త కనగల లక్ష్మణ్ బాబు వెల్డింగ్ వర్క్ చేసేవాడని, భార్య అనూష ఇంటిలో టైలరింగ్ చేస్తూ జీవిస్తుండగా, అనూష స్వగ్రామమైన విజయవాడ లోని కొనవెన్ను కు చెందిన శిరీష వద్ద రూ,ఒక లక్ష అప్పుగా తీసుకునీ కొంత చెల్లించి మిగతా ఆరోగ్యం బాగాలేనందున బాకీ పడింది, దీంతో మంగళవారం శిరీష తో పాటు నౌషిత, సతీష్, ఓంకార్ లు కారు లో అనూష ఇంటికి వచ్చి డబ్బులు ఎప్పుడు ఇస్తావు? నానా బూతులు తో తిట్టి ,వేధించి, కట్టకపోతే చావనైనా చావు,,, అంటూ తీవ్రంగా వేధించడంతో తీవ్ర మనోవేదనకు గురైన అనూష జగిత్యాల కు వెళ్లే ఆటోలో రాజారం కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకుందనీ, ఈ మేరకు భర్త లక్ష్మణ్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

## ఘనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జిల్లా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ కొండి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజాసేవ చేస్తున్న నాయకుడు శ్రీనుబాబు అని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించి సమస్య పరిష్కారం చేసే ఆపద్బంధవుడు శ్రీనుబాబు అని ప్రశంసించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. శ్రీనుబాబు ఇలాంటి జన్మదిన వేడుకలను నిండు నూరేళ్లు జరుపుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని నాయకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సంకె రామూర్తి, ఈర్ల ప్రవీణ్, మామిడి రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తేలుకుంట లో ఉచిత మెగా వైద్య శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త:

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య బృందం 150 మందికి పైన పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవులకు సంబంధం లేకుండా 24 గంటల వైద్య సేవలు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉంటాయని అన్నారు. కార్పోరేట్ హాస్పటల్ లో సైతం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భద్రత, ఈహెచ్ఎస్ ఇన్సూరెన్స్ వంటి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, వార్డు సభ్యులు మేకల శంకర్, గొడిసెల కృష్ణ, సంగెం వేణు గోపాల్, పంచాయతీ కార్యదర్శి గాదం సతీష్, వైద్య బృందం, కారొబార్ పొడేటి సతీష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తి కి తీవ్ర గాయాలు

రామడుగు, ప్రభాతవార్త:



రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర లచ్చగౌడ్ కుల వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో చెట్టుపై నుండి కింద పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్థులు ఆయనను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై గౌడ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చగౌడ్ చికిత్స ఖర్చులు కుటుంబ పోషణ కోసం ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## కుక్కల దాడికి ఆరు మేకలు మృతి

రామడుగు, ప్రభాతవార్త ;



రామడుగు మండలం లోని వెంకట్రావుపల్లి గ్రామానికి అనుబంధంగా ఉన్న కిష్టం పల్లిలో నీరుకుల్లఎల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన మంగళవారం కుక్కలు దాడి చేయడంతో ఆరు మేకలు మృతి చెందాయి. మరో రెండు మేకలకు తీవ్ర గాయాలు అయినట్లు బాధితుడు ఎల్లయ్య తెలిపారు. గతంలో కూడా గ్రామంలో కుక్కల దాడికి గొర్రెలు మేకలు మృతి చెందాయని గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇప్పటికైనా గ్రామంలో కుక్కలను నివారించి ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు కోరారు.

## కొట్టే సునీత అశోక్ దంపతులకు ఘనంగా సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని రెండో వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన కొట్టే సునీత అశోక్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసిన బాల్య స్నేహితులు ఆ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మెమెంటోను బహూకరించి శాలువాతో సన్మానించి వారి రాజకీయ ప్రస్తావనను కొనియా డారు గత 25 సంవత్సరాలుగా చొప్పదండి పట్టణంలో అందిస్తున్న సామాజిక సేవలను కొనియాడుతూ వారిని ప్రశంసించారు భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి సామాజిక సేవలో ముందుండాలని వారు కాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు విద్యా భారతి ఉన్నత పాఠశాల పదవ తరగతి స్నేహితులు తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులుసంభోజి శేఖర్ ఎంపీడీవో బుద్దే రమేష్ పంచాయితీ కార్యదర్శి మునిగాల సాయికృష్ణ ఎక్సైజ్ కానిస్టేబుల్ సందన వేణి కుమార్ యాదవ్ ఎల్ఐసి చైర్మన్ క్లబ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మేడి మల్లేశం నాసర్ ఆర్టిస్ట్ మహమ్మద్ నాసర్ తాళ్లపల్లి గంగయ్య గౌడ్ గంగాధర రవీందర్ బండారి రాజేశం బండారి రవి మంద రాజేశం మావురం మహేష్ పాల్గొన్నారు



# వేములవాడ వార్త

## ఇంటర్ పరీక్షలకు సర్వంసిద్ధం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ . జె.మోహన్ కుమార్ మంగళవారం తెలిపారు. కళాశాలలో బుధవారం నుండి మార్చి 13 వరకు పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.మొదటి సంవత్సరము విద్యార్థులు మొత్తం 100. మంది, ద్వితీయ సంవత్సరము విద్యార్థులు.128 మొత్తం 228 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఆమలులో వుంటుందన్నారు. విద్యార్థులకు



వైద్య సదుపాయం, తాగునీరు, సౌకర్యాలు కల్పంచామన్నారు. విద్యార్థులు ఎలాంటి బత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష కేంద్రమునకు 45 నిమిషాల ముందే చేరుకోవాలని, ఎలాంటి అలక్ట్రానిక్ పరికరాలు, అనుమతి లేదన్నారు. ఉదయం: 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు పరిక్షలు నిర్వహించబడతయన్నారు.

## వాహనదారులు సీట్ బెల్ట్ ధరిస్తే ప్రాణ నష్టం తగ్గుతుంది

ట్రాఫిక్ సీఐ మోడెమ్ సురేష్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



రహదారి భద్రత నియమాల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని తిప్పాపురం చౌరస్తాలో సీటు బెల్ట్ లేకుండా కారు నడిపే వారికి ట్రాఫిక్ సీఐ మోడెమ్ సురేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ !! వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టం తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. సీటు బెల్ట్ ధరించడం వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం కూడా ఎంతో అవసరమని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కారువాహనదారులతో రహదారి భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జి. కళ్యాణి పై ఈనెల 22న కొందరు దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్,జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## కరెంట్ అసిస్టెంట్ హెల్పర్ ను నియమించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా,కమ్మరిపేట తండా, అజ్మీరా తండా గ్రామాలకు అస్టెంట్ హెల్పర్ ను నియమించాలని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, జయరాం లు సెస్ ఏఈ దివ్య కీ వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగామాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో తరచూ కరెంట్ సమస్యలు ఓవర్ లోడ్ వల్ల వస్తాయని అన్నారు.గతంలో నియమించిన 5 గ్రామాలకు ఒక్క కరెంట్ హెల్ఫర్ ఉన్న ఒక్కడి వల్ల పనులు కావడం లేదని 3గ్రామాలకు ప్రత్యేక అసిస్టెంట్ హెల్ఫర్ ను నియమించాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.



## లింగంపేటలో ఉచిత ఆరోగ్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఇంటిగ్రేటెడ్ నెట్వర్క్ ఫర్ కమ్యూనిటీ ఎంపవర్మెంట్ (ఇన్ఫోసెమ్) సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు, ఇన్ఫోసెమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామానికి చెందిన 38 మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలతో పాటు షుగర్, రక్తహీనత (హిమోగ్లోబిన్), రక్తపోటు వంటి వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిరక్షణపై, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.ఇన్ఫోసెమ్ సంస్థ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్య అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసెమ్ సంస్థకు చెందిన జి.ఎన్.ఎం కల్పన, పల్లెధవఖాన డాక్టర్ రేణుక, ఓఆర్డబ్ల్యూ లక్ష్మణ్, ఆశ కార్యకర్తలు మంజుల,సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది

వేములవాడ, ప్రభాతవార్త:



సిఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి ఆయన శాలువా కప్పి సన్మానించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించినందుకు సిఎం రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలకు ఆకర్షితులయ్యే ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు. అదేవిధంగా వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సిఎంను ఆయన కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి అంగన్వాడి రెండవ కేంద్రంలో మంగళవారం చిన్నారి మానుక రియాన్సి జన్మదిన వేడుకలను నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడుకలను, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, చిన్నారులు గర్భవతులు బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏంఎల్ హెచ్ పి నవ్య జ్యోతి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## 28న మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు

చందుర్తి ఫిబ్రవరి 24:

ప్రభాతవార్త చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ మోహినికుంట మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీని ఈ నెల 28న ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ పూజారి భద్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో జరిగే హుండీల లెక్కింపునకు పర్యవేక్షణకు దేవాదాయ శాఖ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో హుండీలు లెక్కించబడునని పేర్కొన్నారు.

## ఆసియా పారా గేమ్స్ ఎంపిక కమిటీ సభ్యుడిగా రుద్రంగి వ్యక్తి ఎంపిక

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సింగారపు బాబు అనే దివ్యాంగ క్రీడాకారుడు 2026 ఆసియా పారా గేమ్స్ ఎంపిక కమిటీసభ్యుడిగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా సింగారపు బాబు మాట్లాడుతూ 2012లో సాధారణ దివ్యాంగ క్రీడాకారుడిగా ప్రయాణం ప్రారంభించిన తనకుజపాన్లోన ఐచినగోయలో జరుగనున్న ఆసియా పారా గేమ్స్ కోసం భారత జట్టును ఎంపిక చేసే సాంకేతిక పరిశీలకులు, ఎంపిక కమిటీ సభ్యుడిగాపారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా తనను ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. 2026 ఫిబ్రవరి 25వ తేది నుండి 28వ తేదీ వరకు జరిగేజాతీయస్థాయి 14వ పారా సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్షిప్స్క ఆర్హులైన పురుషులు, మహిళా క్రీడాకారులను ఆసియా పారా గేమ్స్ కమిటీ ఎంపిచేస్తుందన్నారు. మారుమూల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సింగారపు బాబు గతంలో పలు పారా త్రోబాల్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి ప్రస్తుతం ఆసియా పారా గేమ్స్ ఎంపిక కమిటీ సభ్యుడిగా ఎంపీక కావడంతో గ్రామస్తులు, నాయకులుబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ సిబ్బందితో పూల వ్యాపారి వాగ్వాదం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రోడ్డుపై తోపుడు బండిపై పూలు విక్రయిస్తున్న ఓ వ్యాపారి, అక్కడ పారిశుద్ధ్య పనులు చేస్తున్న మహిళా కార్మికురాలితో గొడవకు దిగారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది జోక్యం చేసుకొని వారించగా, వారితోనూ వ్యాపారి వాగ్వాదానికి దిగారు.

# కుల దూరాంకారులను వెంటనే అరెస్టు చేయాలి

### పసికందున హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య

### బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష

**రామగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతరలో రజకులపై జరిగిన దాడిని అదేవిధంగా కుల పిచ్చితో మైకంతో తలకెక్కిన పొగరుతో రెండు నెలల పాపపై పైశాచికంగా దాడి చేసి చంపిన ఘటనపై రజక సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు బీసీ సంఘం నాయకులు రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేసి అంబేద్కర్ పూలే విగ్రహాలకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం జిల్లా సమన్వయ కర్త నాగెల్లి సాంబయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, బీసీ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు నూనె రాజేశం, అలాగే బీఎస్పీ నాయకులు జనగామ రవికుమార్, బిఆర్ ఎస్ నాయకులు ఆసం తిరుపతి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విచారణ జరిపించి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి బాధిత రజకులకు న్యాయం చేసి ప్రజాస్వా మ్యాన్ని రక్షించాలని పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండల రజక సంఘం నాయకులు కోరారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా రాష్ట్రంలో దేశంలో రజకులపై దాడులు అదేవిధంగా గ్రామ బహిష్కరణలు వెట్టిచాకిరి పనులు ఇంకా కొనసాగు తున్నాయని అన్నారు. ఇలాంటి కుల పిచ్చితో జరిగే ఘటనలను పూర్తిగా ఖండిస్తున్నామని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న రెడ్డి జనాభా రెండు శాతం ఉంటే ఇదే



రాష్ట్రంలో 30 లక్షల జనాభా కలిగిన రజకులు ఒక్కసారి పిడికిలెత్తి జై కొడితే బీసీలు అంత ముందుకు వస్తారని వారు అన్నారు.అదేవిధంగా రాబోయే రోజులలో రజక కుల పెద్దలు ఆలోచించి రెడ్డి సామాజిక వర్గానికి రజక కులవృత్తి పనులు నిలిపివేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, ఇప్పటికైనా బాధితుల పక్షాన చట్టం, ప్రభుత్వం నిలబడి వారికి న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్క్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, సీనియర్ జర్నలిస్ట్ రజక సంఘం సభ్యులు నల్లూరి లింగయ్య, బీసీ జేఏసీ నాయకురాలు అరుణ, పెద్దపల్లి రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, పెద్దపల్లి రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు ధర్మల రాజయ్య, పట్టణ అధ్యక్షులు పోన్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, రజక సంఘం నాయకులు నస్పూరి రాయమల్లు చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య, అలివాల రాజు, కొల్లూరి రాములు, ధర్మల శ్రీనివాస్, ధర్మల భూమయ్య, ముస్కె రాజు, రేగళ్ల రాజేశం, లక్ష్మణ్, బండి సాయి, దర్మల రాకేష్ పాల్గొన్నారు.

మంథని వార్త



## మున్సిపల్ చైర్మన్ కు వాకర్స్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మానం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ను మంగళవారం ఎస్ఆర్ వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకర్స్ కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా తనకు మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో ప్రజల ఆశీస్సులతో అయ్యప్ప స్వామి దీవెనలతో పదవి లభించింది అన్నారు. మంథని మున్సిపల్ ను అవినీతి రహితంగా ముందుకు తీసుకెళ్తానని సంప్రదించాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్యాలయంలో గాని కౌన్సిలర్లు కానీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వవద్దని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో మంథని మున్సిపల్ ను ఆదర్శ మున్సిపాలిటీ గా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ వాకర్స్ గ్రూప్ సభ్యులు మోహన్ శర్మ, కొంతం మోహన్ , స్వామి, కూర కోటేష్, గుడిమల్ల కుమార్, వెంకన్న, కేశెట్టి అశోక్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, నరేందర్, రవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త ;



మంథని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పరంగా తాము అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి లకు రిటైర్డ్ ఉద్యోగులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరంగా రిటైర్డ్ ఉద్యోగులకు కావలసిన సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని అవసరమైతే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వారి ప్రధాన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మంథని పట్టణ అభివృద్ధికి రిటైర్డ్ ఉద్యోగులు సలహాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు అవధాని మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మారుపాక సత్యనారాయణ, సభ్యులు కొమురోజు శ్రీనివాస్, అల్లం వీరయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కన్నాలలో శ్రీను బాబు జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త ;

టిపిసిసి ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శ్రీనుబాబు జన్మదిన వేడుకలను మండలంలోని కన్నాల గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు చేయించారు. అనంతరం కన్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి ,మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ సీనియర్ నాయకులు కావటి సందీప్ ,ముస్కుల రమేష్ రెడ్డి ,జగ్గారెడ్డి యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కావటి సమ్మయ్య యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## నిరుపేద బాధితులకు అండగా ఉండడమే సుందరం ఫౌండేషన్ లక్ష్యం

ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి పటేల్

రామగిరి ప్రభాతవార్త:



నిరుపేద బాధిత కుటుంబాలకు ఆపదలో అండగా నిలబడి వారికి భరోసా కల్పించడమే సుందరం ఫౌండేషన్ లక్ష్య్మ మనీ సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ అన్నారు. మంగళవారంకమాన్పూర్ గ్రామపంచాయతీ కీష్టంపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన సాగర్ల ఓదేలు ఇటీవలఅనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ పరామర్శించి ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం, మరియు నిత్యవసర సరుకులు, 2564/రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, కావేటి కిషన్, కుక్క వరప్రసాద్, బోనగాని మల్లేష్, రాజు దేవేంద్ర, ఆకుల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, సామాగ్రి పంపిణీ

మంథని రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. మంగళవారం మంథని పట్టణం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ లో ఎండి జాఫర్ పాషా ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ కుర్ర లింగయ్య, సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు మంథని సత్యం, కిషన్ జి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎరుకల ప్రవీణ్, మోహన్ యాదవ్, లింగయ్య యాదవ్, దిగంబర్ పంపిణీ చేశారు.




## బోయిన్‌పేట్ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న అధికార పార్టీ నాయకులు

-6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ 6వార్డ్ లో ఇందిరమ్మా ఇండ్ల నిర్మాణం గురించి కొందరు ఆకతాయిలతో కలిసి అధికార పార్టీకి చెందిన నాయకులు బోయిన్ పేట్ ఇందిరమ్మా ఇండ్ల లబ్ది దారులను బెదిరిస్తున్నారని 6 వ వార్డు కౌన్సిలర్ పోతర వేన శ్రీలత క్రాంతి కుమార్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం అందించారు. బోయిన్ పేట లోని ఇందిరమ్మ ఇళ్లకు స్థానిక కౌన్సిలర్కు ఎలాంటి సంబంధం లేదు మొత్తం మేమే చూసుకుం టాము అని వాట్స్అప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టడమే కాకుండా ఇల్లులు కట్టే మేస్త్రి కి ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని ఆమె ఆరోపించారు. కొంత మంది నాయకులతో ఫోన్ లు చేపించి ఇక్కడ ఎలాంటి ఇల్లులు కట్టొద్దు మీరు రావద్దు అని ఎవరి ఇల్లులు వారే స్వంతగా కట్టుకోవాలి అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు స్పందించి ఆఖతాయిలతో కలసి బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, బోయిన్ పేట్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమె కోరారు. నిరుపేదలైన బోయిన్ పేట్ ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారి నుండి కాపాడాలని ఆమె కోరారు.

## కేజీబీవీ లో మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్‌లో విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడి మరియు మానసిక ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డా. ప్రవీణ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడి, పరీక్షల భయం, ఆందోళనను ఎలా నియంత్రించుకోవాలి, సమయాన్ని సమర్థవంతంగా ఎలా వినియోగించాలి,ధ్యానం, విశ్రాంతి, సానుకూల ఆలోచనల ప్రాముఖ్యత వంటి అంశాలపై విలువైన సలహాలు, సూచనలు చేశారు.అలాగే ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సరైన నిద్ర, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన అధ్యయన విధానం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. వేణుమాధవ్, ప్రిన్సిపల్ ఇంద్ర తో పాటు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారువిద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నకిలీ సిగరేట్ల అమ్మకాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడులు

**వేములవాడలో టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ ఆధ్వర్యంలో తనిఖీలు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



నకిలీ సిగరేట్ల విక్రయాలపై వేములవాడ పట్టణంలోనీ పలు కిరాణా,సూపర్ మార్కెట్,పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారుఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాప్స్,సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తూ, నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## నిట్టూరు బిజెపి సీనియర్ నాయకుడు కాసర్ల జనార్దన్ రెడ్డి మృతి

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కాసర్ల జనార్దన్ రెడ్డి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడు తున్న జనార్దన్ రెడ్డి మంగళవారం మృతి చెందారు. నిట్టూరు సర్పంచ్,ఎంపీటీసీగా, అంతకు ముందు మండల బిజెపి అధ్యక్షునిగా, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఆయన మృతికి పలువురు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, అధికారులు దేవస్థానం పక్షాన వారిని ఆలయంలోకి స్వాగతించగా, అర్చకులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు.అలాగే స్వామి వారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తె మట్టెల పంపిణీ



చందుర్తి ప్రభాత వార్త:

అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రానికి కారుకూరి లక్ష్మయ్య బక్కవ్వ కుమార్తె నిఖితకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పూస్తే మట్టెలను పంపిణీ చేశారు, బక్కవ్వది నిరుపేద కుటుంబం కావడంతో అయ్యప్ప సేవా సమితి వారు నిఖిత పెళ్లి కోసం పుస్తె మట్టెల ను అందజేశారు,ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు తిప్పని శ్రీనివాస్,మర్రి మల్లేశం, రాజూరి రవీందర్,పోతరాజు రవి,సిరికొండ కనకయ్య, మల్లేశం, తిప్పని భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల టీఆర్ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డీలర్ రవి కుమారుడు, జగిత్యాల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జెల్లా అనుదీప్ ఇటీవల ధరూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనుదీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుమారుడిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న డీలర్ రవిని ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువ నాయకుడిగా ఎదుగుతున్న అనుదీప్ మరణం పార్టీకి,నియోజకవర్గానికి తీరని లోటని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట మాజీ ఏఎంసి ఛైర్మెన్

# ధర్మపురి వార్త

## అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు

బుగ్గారం ప్రభాతవార్త:




బుగ్గారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నానో యూరియా వినియోగించడం వలన తక్కువ పరిమాణంలోనే రైతులకు అవసరమైన నత్రజని అందుతుందని , ఆకులపై పిచికారి చేయడం వలన అధిక దిగుబడులు ఆశించవచ్చని మండల వ్యవసాయ అధికారిని అక్షిత తెలిపారు.ఉద్యాన విస్తరణ అధికారి వంశీ మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ మీద అవగాహన కల్పించారు. మహిళా రైతులకు అణుగుణంగా ఉండేలాగా కూరగాయల పంటలు అధిక నేల లో కాకుండా ఇంటి పరిసరాలలో ఎలా పెంచుకోవాలి, ఉద్యాన శాఖలో ఉన్న వివిధ పథకాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం వలన లాభాలు మరియు జీవామృతం, గోమయం వంటి సహజ వనరులతో సాగు చేస్తే నేల సారవంతత పెరిగి, దీర్ఘ కాలంలో రైతులకు లాభదాయకం అవుతుందని ఏఈఓ నవీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సి ఆర్ పి లు రమ్య, స్వరూప, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే యాదవుల సమస్యలకు పరిష్కారం

**ఈనెల 28న దక్షిణ భారత యాదవ ప్లీనరీ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్**

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని యాదవ సంఘం నాయకులు హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో, యాదవ సామాజిక వర్గ మరియు బీసీ కులాల సమస్యలు పరిష్కారం అవుతాయని, రాజ్యాధికారం దిశగా యాదవులు, బీసీలంతా పయనించాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని వెల్లడించారు. ఈనెల 28న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వ విద్యాలయంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్న దక్షిణ భారత యాదవ ప్లీనరీని యాదవులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సుమారు 18 శాతం జనాభా కలిగిన యాదవులకు జనాభా దామాషా ప్రకారం గా మంత్రి పదవి ఇవ్వాలని, చట్టసభల్లో యాదవులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ చైతన్యం, విద్య , సామాజిక ఐక్యతతోనే ఆత్మగౌరవం నిలుస్తుందని, ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, ఈ విషయాలపై యాదవులకు అవగాహన కల్పించేందుకే దక్షిణ భారత యాదవ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ప్రైవేటుకు ధీటుగా సర్కారు వైద్యం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం వైద్యులు అంకితభావంతో పనిచేసి కవల శిశువులను కాపాడారు. నెలలు నిండక, తక్కువ బరువుతో పుట్టి శ్వాసకోస సమస్యలతో బాధపడుతున్న కవలలను ఈ నెల 6న ప్రైవేటు ఆసుపత్రి నుండి ఇక్కడికి తరలించగా, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవరెడ్డి నేతృత్వంలో వైద్య బృందం అత్యుత్తమ చికిత్స అందించింది. చికిత్సలో భాగంగా డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, డాక్టర్ మహేష్‌లు శిశువులకు సిపిఎపి పరికరం ద్వారా ఆక్సిజన్ అందిస్తూ, ఇన్ఫెక్షన్ సోకకుండా పకడ్బందీగా మందులు అందజేశారు. 19 రోజుల పాటు ఎస్.ఎన్.సియు విభాగంలో నిరంతర నిఘా ఉంచి, తల్లి పాలు మరియు 'కంగారూ మదర్ కేర' ద్వారా శిశువులు ఆరోగ్యంగా బరువు పెరిగేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# శరవేగంగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి

- నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్
- తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి
- మంత్రి కొండా సురేఖ
- నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.25లక్షల విరాళం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను శరవేగంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించి రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాక ముందే రూఫ్ లెవల్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంం చేసి, రాజన్న సన్నిధికి



వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మ ంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, దేవాదాయ శాఖ అధికారులున్నారు.

---

# నవ్వు తారు..!

- తవ్విన "తారే"రోడ్డేస్తారట..
- నాగారం-ధర్మారం మధ్య రోడ్డు నిర్మాణం
- రూ.5.03 కోట్లతో పనులు
- పనుల్లో లోపించిన నాణ్యత ప్రమాణాలు
- పర్యవేక్షించని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించడంవల్ల ధ్వంసం అవుతున్న పరిస్థితులు చూస్తున్నాం. పాలకుల ఉదాసీనత, అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే రోడ్డుల పరిస్థితి దారుణంగా తయారైంది. మూడు నెలల ముచ్చటగానే రోడ్ల నిర్మాణం సాగుతుండడంతో ప్రజాధనం వృధాగా పోతుంది. మరోవైపు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, నిధులను కేటాయిస్తున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లు తమ జేబుల్లోకి నిధులను నింపుకునేందుకు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నామమాత్రం రోడ్డు పనులు చేయడం, వాటినిపర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో రోడ్ల నిర్మాణంలో పూర్తిగా నాణ్యత లోపిస్తుంది. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామం నుండి నాగారం వయా రామన్నపేట మీదుగా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి వరకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రూ. 503 లక్షల నిధులు మంజూరయ్యాయి. మొదటి విడతగా రూ. 336 లక్షల నిధులు విడుదల కాగా, చంద్రగిరి నుండి రామన్నపేట శివారు వరకు తారు పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనుల కోసం రెండో విడతగా రూ. 253 లక్షల నిధులు విడుదల అయ్యాయి. వారం రోజుల క్రితం పనులు ప్రారంభించిన సదర్ కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టా రీతిన నిర్మాణం పనులు చేపట్టాడు. గతంలో ఉన్న



ధ్వంసమైన తారు రోడ్డును యంత్రాల సహాయంతో తవ్వి, తిరిగి ఆ తారు రోడ్డుపైనే తవ్విన కంకర, తారును వేసి రోడ్డు రూరల్తో పనులు చేయిస్తున్నారు. అటుగా వెళుతున్న ప్రయాణికులు ఈ పనులను చూసి నవ్వుకుంటున్నారు. ధ్వంసమైన తారు రోడ్డుని తవ్వి, అదే తారు ను తిరిగి వేస్తే ఎన్ని రోజులు ఆగుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కోట్లల్లో నిధులు మంజూరు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఈ విధంగా ఇష్టారాజ్యంగా పనులు చేపడితే రాబోయే తరాలకు నష్టం వాటిలే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం నాగారం నుండి పల్లిమక్త తార్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మ్ నిర్మించకపోవడంతో తారు ధ్వంసమైన గుర్తులు కనిపిస్తున్నాయి. అయితే ఈ రోడ్డు సైతం ధ్వంసమైన రోడ్డును పూర్తిగా తీసివేసి, రోడ్డంతా కొంత లోతు తీసి,కొత్త కంకర, మట్టి పోసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉండగా, పాత తారే వేసి దానిపైన కొత్తగా కంకర మట్టి పోసి నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఇలా పనులు చేస్తే మూడు రోజులకే తిరిగి తారు రోడ్డంతా చెడిపోయే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిర్మాణం పనులను పర్యవేక్షి ంచాల్సిన ఇంజనీరింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతోనే ఇలా పనులు సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తారు రోడ్డు పనులను ఉన్నతాధికారులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో కూడిన తారు రోడ్డు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ◆రోడ్డు నాణ్యత తగ్గిస్తే ఎంపీకి ఫిర్యాదు చేస్తా

**మిర్యాల్ కర్ బాలాజీ, బిజెపి మండల అధ్యక్షుడు**

మండలంలో ధర్మారం నుండి చంద్రగిరి గ్రామం వరకు నిర్మాణానికి ప్రస్తుత కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ తోనే నిధులు వచ్చాయి. వేములవాడ పుణ్యక్షేత్ర మునకు వెళ్లేందుకు మండల ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని,ఈ రోడ్డు వేయడం జరిగింది. రోడ్డు నిర్మాణానికి నిధులు సరిపోకపోతే మరిన్ని నిధులు బండి సంజయ్ కృషితో తీసుకువచ్చామని, పనుల్లో నాణ్యత పాటించకపోతే కాంట్రాక్టర్, ఇతరులపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేస్తాం.

### ◆ నాణ్యత ప్రమాణాలతోనే రోడ్డు నిర్మాణం

**మనోహర్, ఏఈ పంచాయతీరాజ్ శాఖ**

ప్రభుత్వ నిబంధనల మేరకే రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నాం. తవ్విన రోడ్డు తిరిగి అదే రోడ్డుపై వేసి, కొత్తగా కంకర, మట్టి పోసి నాణ్యతగా ఉండే విధంగానే పనులు చేపడతాం. తవ్విన రోడ్డు వేస్తేనే బలంగా ఉంటుందని, అందుకే రోడ్డు నిర్మాణం పనులకు వినియోగిస్తున్నాం. ఎక్కడ కూడా నాణ్యతకు రాజి పడకుండానే పనులు పూర్తి చేస్తాం.

---

# ఇంటర్ , పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- జిల్లాలో 30 పరీక్ష కేంద్రాల్లో 15123 మంది విద్యార్థులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఇంటర్ , పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ..రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారుమంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ రావు ఇంటర్ మరియు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు మరియు రానున్న పదవ తరగతి పరీక్షలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మోళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి నారాయణ , జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, మున్సిపల్ కమిషనర్ స్పందన, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా వైద్యాధికారి సుజాత, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావులేకుండా ప్రజా ప్రభుత్వ పాలన

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అవినీతికి తావులేకుండా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి మున్సిపల్, మండల పరిధికి చెందిన 213 మంది లబ్ధిదారులకు రూ. 2,13,49,737/ విలువ గల కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే బస్సు డిపో, బైపాస్ రోడ్డు, సర్కార్ దవాఖాన ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని, కేవలం 9 రోజుల్లోనే రైతు భరోసా నిధులు జమ చేశామని గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్, మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి, తహసీల్దార్ రాజయ్యతోపాటు పలువురు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టర్‌చే క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఫోరం కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ జంగ చక్రధర్ రెడ్డి, ఆరెల్లి మల్లేష్, కోకన్వీనర్లు శనిగారపు నాగేశ్వర్, మండల కన్వీనర్లు తోట వెంకన్న, పెండ్యాల కుమార్, కల్లెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరగాళ్లపై ఉక్కుపాదం..

బాధితులకు తక్షణ న్యాయం

సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతూ బాధితులకు తక్షణ న్యాయం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడారు. చట్టవ్యతిరేక చర్యలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలు, ప్రజలు పోలీసులపై పూర్తి నమ్మకం, భరోసాతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేగంగా విచారించాలని, ముఖ్యంగా మహిళా రక్షణ, పోక్సో, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాల నియంత్రణకు పకడ్బందీ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. నిందితులకు శిక్షలు పడేలా బలమైన సాక్ష్యాధారాలు సేకరించాలని, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాబోయే పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని, రోడ్డు భద్రతపై అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమీక్షలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరంగారెడ్డితో పాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన డీ ఏ వో బాబురావు



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 24:** మణుగూరు మండలంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి (డీ ఏ వో) వేల్పుల బాబురావు పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా మణుగూరు (పిఎసిఎస్ )ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడ ఉన్న రైతులతో ముఖాముఖి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తీసుకొచ్చి అమలు చేస్తున్నటువంటి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఎరువులు డైరెక్ట్ గా బుక్ చేసుకొని పొందుతున్నారు.

## ఇల్లందు క్లబ్‌లో గనుల సర్వే, మూసివేతపై అవగాహన





**గోదావరిఖని ,ప్రభాతవార్త:** ఇల్లందు క్లబ్‌లో బొగ్గు గనుల సర్వే, గనుల మూసివేత ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గనుల భద్రతా నియమాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. గనుల సర్వే విధానాలు, శాస్త్రీయంగా గని మూసివేత ప్రక్రియ ఎలా అమలు చేయాలి అనే విషయాలపై సమగ్ర వివరణ అందించారు.కార్యక్రమానికి డి. లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా శ్రీనివాస శర్మ, గౌరవ అతిథిగా రాఘవేంద్రరావు హాజరయ్యారు.ఆరంభంలో సింగరేణిలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల స్మరణార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ప్రదర్శన ద్వారా గనుల సర్వే విధానాలు, మూసివేత ప్రణాళికలు, భద్రతా నిబంధనల అమలు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. శాస్త్రీయ పద్ధతిలో గనుల మూసివేత చేపట్టడం ద్వారా భవిష్యత్ ప్రమాదాలను నివారించవచ్చని నిపుణులు వివరించారు.కార్యక్రమంలో ఆర్జీ ప్రాంతం, బెల్లంపల్లి ప్రాంతం, కొత్తగూడెం ప్రాంతాల సర్వే అధికారులు, ప్రాంతీయ రక్షణ అధికారులు, గనుల ప్రతినిధులు, సర్వే విభాగ సిబ్బంది పాల్గొన్నారు. చివరగా హాజరైనవారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.

## నేటి నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లాల 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు 15,123 మంది

ఫిబ్రవరి25 నుండి మార్చ్ 18 వరకు పరీక్షలు

పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యమైన అనుమతి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకుజరుగనున్నాయి. జగిత్యాల జిల్లాలో జరిగే ఇంటర్ పరీక్షల కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పటు చేశారు. ఈ పరీక్షల నిర్వహణకు 4 సిట్టింగ్ స్క్వాడ్ లని 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు అలాగే దాదాపు420 ఇన్విజిలేటర్స్ డ్యూటీ చేస్తున్నారు అని తెలిపారు 30 మంది సీఎస్ లు, 30 మంది డిఓ లు వుంటారు అని తెలిపారు ప్రైవేట్ కాలేజ్ లకు సంబంధించి 12 ఏసీఎస్ లు వుంటారు అని తెలిపారు.ఈ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యా హ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి విద్యార్థిని విద్యార్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే నిర్ధారించుకుని, నిర్ణీత సమయానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. హాల్ టికెట్ తో పాటు అనుమతించిన స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకురావాలి. ప్రతి పరీక్ష కేంద్రాలలో పోలీస్ ల డ్యూటీ లతో పాటు హెల్త్ డిపార్ట్ మెంట్ వారుకుడా వుంటారు అని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రాల్లో సి సి కెమెరాల పర్య వేక్షణలో పరీక్షలు నిర్వహించబడును అని తెలిపారు. ఈ పబ్లిక్ పరీక్షలలో 15123 విద్యార్థులు రాస్తున్నారు అని తెలిపారు ప్రతి ఒక్కరూ పరీక్ష హాల్ లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు లేదా ఏవైనా వాచీలు అనుమతించబడవు అని తెలిపారు విద్యార్థులు సరైన ప్రణాళికతో చదవడం, పునశ్చరణ చేయడం ఆత్మవిశ్వాసం తో పరీక్షలకు హాజరుకావడం అవసరం.మానసిక ధైర్యం లేదా సహాయం కోసం టెలిమానస్ హెల్ప్ లైన్ నంబర్ 14416 ను సంప్రదించవచ్చు.విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా ఉన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

## అంబారిపేట రైతు వేదికలో కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన సదస్సు

పెరటి తోటలతోనే ఆరోగ్యప్రదమైన ఆహారం

ఉద్యాన శాఖాధికారి కె.స్వాతి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత ఆహారం అవసరమని, అందుకు ప్రతి ఇంటిలో పెరటి తోటల పెంపకం చేపట్టాలని మండల ఉద్యాన శాఖాధికారి కె. స్వాతి పిలుపునిచ్చారు.మంగళవారం అంబారిపేట రైతు వేదికలో మహిళా రైతులు రైతులకు ఏటీఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ మార్కెట్లో లభించే కూరగాయల్లో రసాయనాల వినియోగం ఎక్కువగా ఉంటుందని,దానికి బదులుగా ఇంటి ఆవరణలో సేంద్రీయ ఎరువుల సహాయంతో ఆకుకూరలు, కూరగాయలను పండించుకోవచ్చని వివరించారు.దీనివల్ల ఖర్చు తగ్గడమే కాకుండా కుటుంబ సభ్యులకు స్వచ్ఛమైన,తాజా ఆహారం లభిస్తుందన్నారు.రైతులు సంప్రదాయ పంటలైన వరి,మొక్కజొన్నకే పరిమితం కాకుండా లాభసాటి పంటల వైపు మళ్లాలని అధికారులు సూచించారు.ప్రభుత్వం ప్రస్తుతం ఆయిల్ పామ్ మొక్కలపై 90 శాతం సబ్సిడీ అందిస్తోందని, అలాగే డ్రిప్, స్ప్రింక్లర్ సెట్లు కూడా సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.వినీల,ఏఈఓ గంగాలక్ష్మి ్ర,ఎంఈఓ అనిల్ కుమార్,గ్రామ సర్పంచ్ గోడిశెల గంగాధర్,ఉప సర్పంచ్,అధిక సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకం అమలు పై ఉద్యోగుల హర్షం

ముఖ్యమంత్రి కి కేంద్ర సంఘ నాయకులకు

ధన్యవాదములు తెలిపిన జగిత్యాల టిఎన్జీఓ సంఘం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మంత్రివర్గము నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు, ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రమాద బీమా సదుపాయం కల్పించడం మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డైరెక్టరేట్ అఫ్ సెకండరి హెల్త్ గా మారుస్తూ నిర్ణయించటం పట్ల జగిత్యాల జిల్లా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసారు. టీఎన్జీవో రాష్ట్ర అద్యక్షులు మరియు ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ టిఎన్జీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముజీబ్ హుసేని గార్ల నిరంతర కృషి మేరకు ఈ పథకాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్యసేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చులు వంటి ఎన్నో ఇబ్బందులను తొలగిపోయేలా ఉద్యోగులు మరియు పెన్షనర్ల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ, రాబోయే రోజుల్లో పిఆర్సి 2023 అమలు, సిపిఎస్ రద్దు, పెండింగ్ లో ఉన్న డిఎ లు మంజూరు మరియు పెండింగ్ బిల్లుల విడుదల వంటి సమస్యలను పరిష్కరించుకోవాలని, ఉద్యోగుల సమస్యల సాధన కొరకు కృషి చేస్తున్న సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు మరియు టిఎన్జీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ముజీబ్ హుసేని గార్లకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం పక్షాన జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా నాయకులు మహమూద్, సహేద్ బాబు, రవిచంద్ర, రవికుమార్, రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, ప్రమోద్, సునీత్ కుమార్, శ్రీనివాస్, శైలజ, శ్రావణి, ఇంద్రజ, విజయలక్ష్మి, రేఖరాణి, నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా నాయకులు అరుణ, నారాయణ, శ్రీనివాస్, రాజ్ కుమార్, సృజన, శంకరమ్మ, రమ, భాగ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవాలి

పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలి

ప్రభుత్వం రైతులని ఆదుకుంటుంది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పంట నష్టపోయిన రైతులతో కలిసి నష్టపోయిన పంటను మంగళవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. జగిత్యాలలో నియోజకవర్గంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈదురు గాలులతో కూడిన వర్షంతో మామిడి మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రాయికల్ మండలంలోని రామాజీపేట జగిత్యాల అర్బన్ మోతె, జిల్లాలో పలు గ్రామాలలో రైతులకు బారి నష్టం వాటిల్లిందని అన్నారు. రామోజీ పేట్ గ్రామంలో కొత్త వెంకటేష్ కౌలు రైతు నిర్మల్ నుండి వచ్చిన వలస కూలి తీవ్రంగా పంట నష్టపోయారన్నారు. పంట బీమా పథకం లేనందున ప్రభుత్వమే ఎకరాకు 20,000 నష్ట పరిహారం అందించాలన్నారు. రైతు దేశానికి వెన్నుముక అలాంటి రైతును రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ అని రైతుల పక్షాణ దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం రైతులను అదుకుటుందని ఆశిస్తున్నట్లు వారికి హామీ ఇచ్చారు. రాష్ట్ర రైతాంగానికి ఫిబ్రవరి చివరిలోగా రైతు భరోసా అందించి రైతుకు అండగా నిలవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థులు ఆందోళన చెందావద్దు

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు కు హాజరు కావాలి

విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ములుగు బ్యూరో ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. తేదీ. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి నెలబుధవారం 18వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే తేదీ. మార్చి14. శనివారం నుంచి ఏప్రిల్ గురువారం16వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

# ముగిసిన మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర వేడుకలు

వెన్న ముద్దల గండి వద్ద వెలిసిన స్వయంభు మల్లికార్జునుడు..

రంగసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్.

బీర్‌పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం రంగసాగర్ గ్రామపంచాయితీ పరిధిలోని వెన్నముద్దల గండి వద్ద వెలిసిన స్వయంభూః శ్రీ మల్లిఖార్జున స్వామీ గొల్లకేతమ్మ జాతర అంగరంగ వైభవంగా ముగిసింది. గొల్ల కేతమ్మ అమ్మవార్లకు గత మూడు రోజులుగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతర నిర్వహించి మంగళవారం జాతర చివరి రోజు ముగింపు సందర్భముగా అగ్నిగుండాలు, మల్లన్న పట్నాలు, ఎల్లమ్మ బోనాలు కార్యక్రమం నిర్వహించినారు. రంగసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రంగసాగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ బోడ సాగర్ మాట్లాడుతూ ... తరతరాలుగా భక్తుల పాలిట కొంగు బంగారమయ్యి , కోరిన కోరికలు తీర్చే స్వయంభూః వెన్నముద్దల గండి మల్లిఖార్జున స్వామీ గొల్లకేతమ్మ జాతరకు గతంలో బోడ స్వప్న సాగర్ సర్పంచ్ గా ఉన్న సమయంలో ఎన్నో విశేషమైనటువంటి సేవలు అందించడం జరిగిందని అలాగే ప్రజలు మరొకసారి (రెండవ సారి) ఆశీర్వదించి రంగసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిపించినారు. సర్పంచ్ గా జాతరలో స్వయంగా పాల్గొని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు కల్పించే అవకాశం ఇచ్చిన యాదవ సంఘం సభ్యులకు, గ్రామ పెద్దలకు, భక్తులకు, అందరికీ శ్రీ మల్లిఖార్జున స్వామీ మరియు గొల్లకేతమ్మ అమ్మ వారి అభయానుగ్రహాలతో పాడి పంటలు సమృద్ధిగా ఆయురారోగ్యాలతో ఉండలని ఎలాంటి, విష మరియు రసాయనిక రోగాలు ప్రభలకుండా వెన్నముద్దల గండి కి ఆనుకొని ఉన్న చుట్టు పక్కల గ్రామాల వారిని అందరినీ చల్లంగా కాపాడుతూ అందరిపైన గొల్ల కేతమ్మ అమ్మవారి చూపులు, అభయానుగ్రహాలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలనీ భగవంతున్ని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసాగర్ గ్రామ ఉప సర్పంచ్ సంఘ గంగన్న మరియు వార్డు సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, చుట్టు పక్క గ్రామాల ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# న్యాయ సేవల సమాచారం తెలుసుకోండీ ఇలా!

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త .



న్యాయ వ్యవస్థ లో న్యాయసేవలకు సంబందించిన సమాచారం కక్షిదారులతో పాటు సాధారణ పౌరులకు అందుబాటులో ఉండేలా కేంద్రప్రభుత్వం ఈ కోర్టు యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిం దని ఆ యాప్ వివరాలను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సైతం ఈ యాప్ ద్వారా పొందే వీలుంది. కేసుకు సంబందించిన సి. ఎన్.ఆర్,ఎఫ్. ఐ. ఆర్ సంఖ్య ల ఆధారంగా కేసుల వివరాలు తెలుసుకోవచ్చు. కేసుకు సంబందించిన సాఫ్ట్ కాపీని సైతం డౌన్లోడ్ చేసుకోవచ్చు. న్యాయమూర్తులు విచారించే కేసుల వివరాలకు సంబందించిన 30రోజుల సమాచారం ఇందులో అందుబాటులో ఉంటుందని, దీంతోపాటు ఈ పే అప్షన్ ద్వారా చాలాన్లు సైతం చెల్లించే వీలుందని సమాచారం కోసం హరి అశోక్ కుమార్ వివరించారు.

# నేల,నీటి సంరక్షణతోనే సుస్థిర వ్యవసాయం

జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్





**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు అధునాతన నీటి,నేల యాజమాన్య పద్ధతులను పాటించాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల మండలం!!రూరల్ చల్ గల్ క్షేత్ర ప్రదర్శన శాలలో 'నీటి యాజమాన్యం, నేల యాజమాన్యం,ప్రాజెక్ట్ అభివృద్ధి' అనే అంశంపై రైతులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూమిలో సారాన్ని పెంచేందుకు సేంద్రియ,ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వివిధ రకాల పంటలకు నీటిని పొదుపుగా వాడుతూ,అధిక దిగుబడులు సాధించే విధానాలను రైతులకు వివరించారు. రైతులను పిడిడిఎఫ్ చలిగల్ క్షేత్రాలకు తీసుకెళ్లి, అక్కడ అమలు చేస్తున్న సాగు పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. పంటలకు నీటిని అందించే వివిధ పద్ధతులపై నెటఫిమ్ ఇండియా!!ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంతారి డైరెక్టర్ విజయ దుర్గ,నెటఫిమ్ కంపెనీ ఏజీఎం సుబ్బారావు,పిడిడిఎఫ్ డీడీఏ సునీత,పీడీడీఏ ఏడీఏ కల్పన,వాలంతారి ఏడీ అన్నపూర్ణ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే,పెట్టుబడి తగ్గించి లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలో తెలుసుకున్నామని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# నరసింహులపల్లి గ్రామంలో పల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం

గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి నెల వైద్య శిబిరాలు ఏర్పాటు

గ్రామ సర్పంచ్ ఎడ్ల సుశీన్ సృజన

**బీర్‌పూర్ ప్రభాత వార్త.**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ ఎడ్ల సుశీన్,సృజన ఆధ్వర్యంలో పల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల ఆర్తో న్యూరో పెయిన్ కంట్రోలింగ్ కు జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా అల్ప హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ వారి ఆసుపత్రిలో కీళ్ల నొప్పులకు, వాతం, మోకాళ్ళ అరుగుదల, కు మరియు అన్ని రకాల జబ్బులకు ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లచే చికిత్స చేయబడునని అల్ప హాస్పిటల్ వైద్యులు సంతోష్ కుమార్, ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుసిన్ సృజన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకూడదని ప్రతినెల ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నమని అందులో భాగంగానే ఆల్ఫా హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన చేసిన సర్పంచ్ సుసిన్,సృజన ను గ్రామ ప్రజలు యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుసన్ సృజన, డాక్టర్ కే ఆనంద్ కుమార్ ముంబై, కే సంతోష్ కుమార్ న్యూరో మరియు వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

